teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 137 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 12 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## సెప్టెంబర్ 17 తెలంగాణ "విమోచన" ప్రజాపాలన దినోత్సవం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నైజాం రాష్ట్ర ప్రజలకు 1949, సెప్టెంబర్ 17న నిజాం అరాచక పాలన నుంచి ఆనాటి నెహ్రూ ప్రభుత్వం సైనిక చర్య ద్వారా విముక్తి కలిగించిన

మిగతా 2 లో



## రాష్ట్ర విద్యావ్యవస్థపై కేబినెట్, సబ్ కమిటీ భేటీ

### కోచింగ్ సెంటర్లు మార్గదర్శకాలపై కీలక నిర్ణయం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యావ్యవస్థపై బుధవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. రాష్ట్రంలో కోచింగ్ సెంటర్లు పాటించాల్సిన మార్గదర్శకాలపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ విద్యావ్యవస్థలో తీసుకు రావాల్సిన ముఖ్యమైన సంస్కరణల గురించి చర్చించారు. ఢిల్లీలో జరిగిన కోచింగ్ సెంటర్ విషాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కోచింగ్ సెంటర్లు పాటించాల్సిన కొన్ని మార్గదర్శకాలు రూపొందించి, అన్ని రాష్ట్రాలు ఆ ఆదేశాలను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. తాము జారీ చేసిన ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయగా రాష్ట్రంలోని అన్ని కోచింగ్ సెంటర్లలో కేంద్రం సూచించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేసేలా చూడాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది.

# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు తప్పవు

## మరోమారు ఢిల్లీకి వెళుతున్న సిఎం రేవంత్

### మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు



"కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. పదినెలల్లో పలుమార్లు తిరిగిన తరవాత పిసిసి చీఫ్ పదవిని ఖరారు చేసింది.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. ఇకపోతే తాజాగా మరోమారు సిఎం ఢిల్లీకి వెళుతున్నారు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ త్వరలోనే జరగబోతోందనే సంకేతాల నేపథ్యంలో ఆయన

మిగతా 2 లో



## 70 ఏళ్లు దాటినా ఆయుష్మాన్ భారత్‌లో చేరికలు

### కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం సంచలన నిర్ణయం తీసుకుంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 70 ఏళ్లు పైబడిన వారిని ఆయుష్మాన్ భారత్‌లో చేర్చాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు

మిగతా 2 లో



## ఇకపై నిర్మాణాలకు హైడ్రా ఎన్‌ఓసీ..?

### బిల్డింగ్ పర్మీషన్ల ప్రక్రియనులో హైడ్రా చేర్చేందుకు సన్నాహాలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతే ధ్యేయంగా హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) దూకుడుగా ముందుకెళ్తోంది. ఇప్పటికే

మిగతా 2 లో

## తెలంగాణ సీఎంను కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం

### సీఎం సహాయ నిధికి పవన్కళ్యాణ్ రూ. 1కోటి అందజేత

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. బుధవారం ఉదయం జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్ రూ. కోటి చెక్కును సీఎం సహాయ నిధికి అందజేశారు. తొలుత పవన్ కల్యాణ్ ను రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి శాలుతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల

మిగతా 2 లో





## కాంగ్రెస్ పాలనలో పట్టాలు తప్పిన ప్రజారోగ్యం

### మాజీ మంత్రి కేటీరామారావు విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పాలనలో ప్రజారోగ్యం పూర్తిగా పట్టాలు తప్పి, గాలిలో దీపంలా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు విమర్శించారు. కాంగ్రెస్

మిగతా 2 లో

## పోలీసుల పిల్లల కోసం స్పెషల్ రెసిడెన్షియల్ స్కూల్

### రాబోయే రెండేళ్లలో ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి హామీ




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసులకు శుభవార్త చెప్పారు. సైనిక్ స్కూల్ మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల పిల్లల కోసం ప్రత్యేకంగా 50 ఎకరాల్లో స్పెషల్ రెసిడెన్షియల్ స్కూల్ ను రాబోయే రెండేళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. దీనిని దేశంలోనే అద్భుతంగా తీర్చిదిద్దుతామని పోలీస్ స్కూల్ ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని ఇదే వేదిక నుంచి డీజీపీకి ఆదేశాలిస్తున్నానన్నారు. బుధవారం తెలంగాణ పోలీస్ అకాడమిలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు కుటుంబం నుంచి వచ్చిన

మిగతా 2 లో



## లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్‌పై విచారణ వాయిదా

### ఈనెల 25కు వాయిదా వేస్తు రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ తుది ఛార్జ్‌షీట్‌పై విచారణ మ-రోసారి వాయిదా పడింది. రౌస్ అవెన్యూ కోర్టులో లిక్కర్ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై బుధవారం స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా విచారణ జరిపారు. ఈ నేపథ్యంలోనే కేసులో

మిగతా 2 లో


## వరద బాధితులకు విరాళంగా "పోలీసులు" ఒక్క రోజు వేతనం

### రూ.11 కోట్ల చెక్‌ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన పోలీసులు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసులు మరోసారి పెద్ద మనస్సు చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు అండగా నిలిచే

మిగతా 2 లో




## డీఎస్సీ ఫలితాలకు ముందే టెట్ మార్క్స్ అప్లోడ్‌కు అవకాశం

### టెట్ వివరాల అప్లోడ్లో దొర్లిన తప్పుల సవరణకు ప్రకటన

.. వివరాలు 2లో

## అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్ : మంత్రి సీతక్క

### కేటీఆర్ ట్వీట్ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం



.. వివరాలు 2లో

## 70 ఏళ్లు దాటినా ఆయుష్మాన్ భారత్‌లో చేరికలు

మొదటి పేజీ తరువాయి

బీజేపీ తన మేనిఫెస్టోలో ఈ హామీని చేర్చింది. ఈ హామీ మేరకు కేబినెట్‌లో ఈ ప్రతిపాదన తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ పథకం కింద అర్హులైన కుటుంబాలు ఏటా రూ.5 లక్షల వరకు ఉచితంగా చికిత్స పొందుతున్నాయి. ఇంతకుముందు, పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం సందర్భంగా, 70 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి కూడా ఆయుష్మాన్ భారత్ సౌకర్యాలను పొందుతారని పేర్కొన్నారు. ప్రస్తుతం 55 లక్షల మంది అభ్యర్థులకు ఆయుష్మాన్ భారత్ ఉచిత సేవలు అందిస్తున్నారు. జాతీయ ఆరోగ్య విధానం కింద కేంద్ర ప్రభుత్వం 2017లో ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే, పశ్చిమ బెంగాల్‌తో సహా అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని ఆమోదించడానికి నిరాకరించాయి. రాష్ట్రంలో తమ సొంత పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకం కింద, దేశవ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స అందించడం జరుగుతుంది. ఈ పథకం కింద అడ్మిషన్‌కు 10 రోజుల ముందు తర్వాత వైద్య ఖర్చులు చెల్లించే నిబంధన కూడా ఉంది.

## కాంగ్రెస్ పాలనలో పట్టాలు తప్పిన ప్రజారోగ్యం

మొదటి పేజీ తరువాయి

సర్కార్‌పై మండిపడుతూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోవడం దిగజారిన ప్రజారోగ్య వ్యవస్థకు, ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ప్రభుత్వం ముందస్తుగా దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడం, పారిశుధ్య నిర్వహణలో ఘోర వైఫల్యం, పరిశుభ్రమైన మంచినీళ్లు అందించకపోవడం వల్లే ప్రజలు అనారోగ్యాల బారినపడుతున్నారు. విషజ్వరాలు, డెంగీ, చికున్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్లు, శ్వాసకోశ సమస్యలు, డయేరియా కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తం కావాలి. అనారోగ్యం బారిన పడిన చిన్న పిల్లల చికిత్స విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. రానున్న రోజుల్లో కేసులు మరింత పెరిగే ప్రమాదముందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో డాక్టర్ల కొరత, మందుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిస్థితులను చక్కదిద్దాలి. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఒక్కరు మరణించినా కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయి. కుటుంబ పెద్దకు ఏదైనా జరిగితే రోడ్డునపడతాయి. కాబట్టి యుద్ధప్రాతిపదికన వైద్యారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కేటీఆర్ పేర్కొన్నారు.

విద్యార్థుల పొట్ట కొడుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ విద్యార్థుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్ధాంతరంగా ఆపేసి కాంగ్రెస్ విద్యార్థుల పొట్టగొడుతోందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అమలైన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను అర్ధాంతరంగా ఆపేసి కేంద్రం ఈ పథకాన్ని మొదలుపెట్టాలని మొరపెట్టుకోవడం విడ్డూరం, హాస్యాస్పదం నాడు తెలంగాణలో విజయవంతంగా నడిచిన ఈ పథకం ఊపిరితీసి రాష్ట్రంలోని సుమారు 28 వేల పాఠశాలల్లోని లక్షలాది మంది విద్యార్థుల పొట్టగొట్టారు. ఇప్పటికే రైతుబంధు, రైతుబీమాను, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌ను రద్దు చేశారు. చివరికి పిల్లల ఆకలి తీర్చే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కూడా ఆపేశారు. చిన్నారులంటే కాంగ్రెస్‌కు ఎందుకింత చిన్నచూపు. పేదల ఇళ్లల్లో ఉదయం అల్పాహారం ఉండదనే ఉద్దేశంతోనే విద్యార్థుల కోసం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కు శ్రీకారం చుట్టాం. ఉదయం ఇంట్లో ఏమీ తిని రాకపోవడం వల్ల విద్యార్థులు ప్రార్థన సమయంలోనే కళ్లు తిరిగి పడిపోయిన సంఘటనలు క్లాసుల మధ్యలోనే నీరసించిన సందర్భాలు కోకొల్లలు. చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలన్న సమున్నతమైన ఆలోచన ఈ పథకం వెనక దాగి ఉందనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించకపోవడం దురదృష్టకరం. పిల్లలే కాదు వారి తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ పొందిన ఈ పథకానికి సడెన్ బ్రేకులు వేసి ఇప్పుడు కేంద్రం తలుపు తట్టినంత మాత్రాన కాంగ్రెస్ సర్కారు చేసిన పాపం ఊరికే పోదు అని కేటీఆర్ అన్నారు.

## ఇకపై నిర్మాణాలకు హైడ్రా ఎన్ఓసీ..?

మొదటి పేజీ తరువాయి

నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో వరుసగా కూల్చివేతలు చేపడుతూ విమర్శకుల నోళ్లను మూయిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం మంజూరు చేసే బిల్డింగ్ పర్మిషన్ల ప్రక్రియనులోనూ హైడ్రా చేర్చేందుకు నిర్ణయించారని సమాచారం. ఇక నుంచి నగరంలో ఎక్కడైనా ఇళ్లు కట్టాలంటే 'హైడ్రా' నుంచి ఎన్వోసీ ఇస్తేనే నిర్మాణాలకు అనుమతులు వచ్చేలా సర్కార్ ప్లాన్ చేస్తోంది. ఇక ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో హైడ్రా కళ్లుగప్పి ఎవరైనా అక్రమ నిర్మాణాలను చేపడితే ఆ ఇంటి నంబర్, నల్లా, కరెంట్ కనెక్షన్లను తొలగించనున్నట్లుగా తెలుస్తోంది. పేద, మధ్య తరగతి కుటుంబాలు నష్ట పోకుండా ఉండేందుకు సర్కార్ ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా సమాచారం. అందుకు సంబంధించి అఫీషియల్‌గా న్యూస్ త్వరలోనే బయటకు వచ్చే అవకాశం ఉంది.

## లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్‌పై విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

నిందితులుగా భావిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఆప్ నేత మనీష్ సిసోడియా, ఇతర సీబీఐ కేసు నిందితులు కోర్టుకు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రతి వాదులు అందించిన ఛార్జ్‌షీట్‌లో క్లారిటీగా లేని పేపర్లను, బుధవారం అందిస్తున్నామని సీబీఐ కోర్టుకు వెల్లడించింది. ఛార్జ్‌షీట్ కాపీలను అనువాదించి ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత తరఫు న్యాయవాది తెలిపారు. ఛార్జ్‌షీట్ కాపీలో తెలుగు, ఇంగ్లీష్ పేపర్లు సరిగా లేవని వెల్లడించారు. ఈ క్రమంలోనే ప్రతివాదులు అడిగిన కాపీలను ఇవ్వాలని సీబీఐని మరోసారి కోర్టు ఆదేశించింది. దీంతో సీబీఐ తుది ఛార్జ్‌షీట్‌పై విచారణను ఈనెల 25కు వాయిదా వేసింది. కాగా, లిక్కర్ కేసులో ఢిల్లీల మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత ఇటీవల సుప్రీంకోర్టు బెయిల్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికి జైలులోనే ఉన్నారు. ప్రస్తుతం ఆయన సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణలో ఉన్నది.

## తెలుగు రాష్ట్రాలకు మరో వాయుగుండం ముప్పు

### బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉందా అంటే వాతావరణ శాఖ అవుననే అంటోంది. గురువారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఏపీ వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ప్రకటించింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఉత్తర ఛత్తీస్‌గఢ్‌పై బలంగా ఉంది. దీని కారణంగా ఛత్తీస్‌గఢ్‌పైతో పాటుగా ఒడిస్సా రాష్ట్రంలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం కారణంగా గురువారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఇప్పటికే, ఇవాళ ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడుతున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు తప్పవు

మొదటి పేజీ తరువాయి


ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఉండనుంది. త్వరలోనే ఈ పక్రియ షురూ కానుందని అంటున్నారు. ఈ మేరకు ముహూర్తం ఖరారైందనే సందేహాలకు జెననే సమాధానం వస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కసరత్తు మొదలైందనే చర్చ జోరుగా నడుస్తోంది. గురువారం సాయంత్రం కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పీసీసీ చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడింది. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో 6 కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు.



తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అంటున్నారు. అలాగే ఆయనకు కీలకమైన విద్యారంగాన్ని కేటాయించే అవకాశం ఉంది.

కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే ఆదిలాబాద్ నుంచి గడ్ వివేక డెం బ్రదర్స్, మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి. అనూహ్యంగా ఇంకెవరైనా రేసులోకి వచ్చి పదవులు దక్కించుకుంటారా అనేది చూడాల్సి ఉంది. పార్టీ మారిన వారికి ఛాన్స్ ఉంటుందా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఇప్పటికే పదిమంది వరకు చేరారు. మరికొందరు చేరుతారన్న ప్రచారం ఉంది. మరోవైపు ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో గురువారం భేటీ కానున్నారు. వరద నష్టం అంచనా విరాలు చెప్పి కేంద్ర సాయం కోరనున్నారు. అలాగే అనేక అంశాలపై కేంద్రమంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. అపాయింట్‌మెంట్ దొరికితే ప్రధానిని కలిసి వరద నష్టం సాయంపై చర్చించాలని సిఎం రేవంత్ అనుకుంటున్నారు.

## తెలంగాణ సీఎంను కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



మొదటి పేజీ తరువాయి

మధ్య సత్సంబంధాలు, ఇతర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అదేవిధంగా తెలంగాణలో హైడ్రా గురించి రేవంత్ రెడ్డిని అడిగి పవన్ వివరాలు తెలుసుకున్నట్లు తెలిసింది. హైడ్రా ఏర్పాటు, దాని పనితీరును పవన్ కు రేవంత్ రెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ హైడ్రా లాంటి వ్యవస్థ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని పవన్ చెప్పినట్లు సమాచారం. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలకుతోడు నదులు, మున్నేరు ఉప్పొంగడంతో వరదలు సంభవించాయి. ఈ క్రమంలో ఏపీలో విజయవాడను బుడమేరు ముంచెత్తగా తెలంగాణలో మున్నేరుకు రికార్డు స్థాయిలో వరదనీరు చేరింది. మున్నేరు పరివాహక ప్రాంతమైన ఖమ్మం నగరంలో కొంతభాగం నీటమునిగింది. గతంలో ఎప్పుడూలేని విధంగా వరదలు రావడంతో ముంపు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో సహాయార్థం ఇరు రాష్ట్రాల సీఎంల సహాయ నిధికి పవన్ కల్యాణ్ రూ.కోటి చొప్పున ప్రకటించారు. గత రెండు రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన పవన్ ఏపీ సీఎం సహాయ నిధికి రూ. కోటి చెక్కును అందజేశారు. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సీఎం సహాయ నిధికి రూ. కోటి చెక్కును అందజేశారు. రేవంత్ రెడ్డిని కలిసినవారిలో పవన్ తోపాటు తెలంగాణ జనసేన నాయకులు కూడా ఉన్నారు.

## పోలీసుల పిల్లల కోసం స్పెషల్ రెసిడెన్షియల్ స్కూల్

మొదటి పేజీ తరువాయి

నాకు వారి బాధలు తెలుసని సీఎం చెప్పారు. డిపార్ట్మెంట్ లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలు ఉండకూడదని, కానీ కొందరు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై ఈ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతామన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో కొత్తగా చేరిన వారు ఈ వ్యసనాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. మీ అందరిని చూస్తుంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఓ పక్క ఉద్యోగాల భర్తీ చేపడుతూనే మరో పక్క పెట్టుబడులను ఆకర్షిస్తున్నామన్నారు. వీటి ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కుల వృత్తులతో పాటు చేతి వృత్తులను బలోపేతం చేస్తున్నాం. 8 నెలల్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదన్నారు. కేవలం 27 రోజుల్లో రూ.18 వేల కోట్లతో పంట రుణాలు మాఫీ చేశామన్నారు. 22, 22,687 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ చేశామన్నారు. ఇది దేశచరిత్రలోనే తొలిసారి జరిగిందన్నారు. కడుపుకట్టుకుని నిధులు సేకరించి రైతన్నల కళ్లను ఆనందం నింపామన్నారు. వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండగ అనేలా చేసి రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.

## డీఎస్సీ ఫలితాలకు ముందే టెట్ మార్క్స్ అప్లోడ్ కు అవకాశం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో డీఎస్సీ ఫలితాలు-2024 విడుదలకు ముందే టెట్ మార్కులను అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని విద్యాశాఖ కల్పించింది. డీఎస్సీ అభ్యర్థులకు ఈ నెల 12, 13వ తేదీలలో టెట్ మార్కులను ఎడిట్ చేసుకునే అవకాశాన్ని కాగా, తెలంగాణలో టెట్-2024 ఫలితాలు జూన్ 12వ తేదీన విడుదలైన సంగతి తెలిసిందే. మే 20 నుంచి జూన్ 22 వరకు నిర్వహించిన ఈ పరీక్షకు పేపర్-1 లో 85,996 మంది, పేపర్-2 కు 1,50,491 మంది అభ్యర్థులు హాజరు కాగా పేపర్-1 లో 57,725 మంది, పేపర్-2 లో 51,443 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. టెట్ మార్కుల అప్డేట్ తర్వాత టీజీ డీఎస్సీలో వచ్చిన మార్కులకు టెట్ మార్కులను కలిపి తుది ఫలితాలను ప్రకటించనున్నారు. అయితే తాజాగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా తెలంగాణ విద్యా శాఖ 2, 3 రోజుల్లో డీఎస్సీ ఫలితాలను కూడా వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డీఎస్సీ మార్కులకు టెట్ మార్కులను కలిపి జీఆర్ఎల్ లిస్టును విడుదల చేస్తే, తర్వాత టెట్ వివరాల అప్లోడ్ లో దొర్లిన తప్పులను సవరణ చేసే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలోనే టెట్ వివరాలను అప్ లోడ్ చేసుకునేందుకు తెలంగాణ విద్యాశాఖ మరోసారి అభ్యర్థులకు ఈ అవకాశాన్ని కల్పించింది.

## వరద బాధితులకు విరాళంగా "పోలీసులు" ఒక్క రోజు వేతనం

మొదటి పేజీ తరువాయి

పోలీసులు ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులను అదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు వరద బాధితులకు ఒక్క రోజు మూల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. వన్డే శాలరీ రూ.11 కోట్ల 06,83,571 చెక్‌ను డీజీపీ జితేందర్, ఇతర పోలీసులు అధికారులు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చిన పోలీసులను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. కాగా, ఇటీవల ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే, వర్షాలు, వరదలతో ప్రజలు కకావికలం అయ్యారు. వరద వల్ల పదుల సంఖ్యలో మరణాలు సంభవించగా వేల మంది సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిపోయారు. వర్షాలు, వరదలకు అన్నీ కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ, ఇతర ప్రముఖులు ముందుకు వచ్చారు. వరద బాధితుల కోసం భారీగా విరాళాలు ప్రకటించారు. ఈ క్రమంలోనే వరద బాధితుల కష్టాలను చూసి చెలిపోయించిన తెలంగాణ పోలీసులు సైతం తమ ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు.

## అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్ : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): అబద్ధాలకు అంబాసిడర్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారారని మంత్రి సీతక్క అన్నారు. ఆమె బుధవారం కేటీఆర్ 'ఎక్స్'లో పెట్టిన ట్వీట్ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం విషయంలో అవాకులు చవాకులు పేల్చుతున్నారని మండిపడ్డారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను ఫాల్స్‌గా మార్చిందే మీరు (బీఆర్ఎస్). అల్పహార పథకాన్ని ఆరంభ శూరత్వం చేశారు. మీ నిర్వాకంతోనే 34వ స్థానంలో తెలంగాణ విద్యారంగం ఉంది. ఏజెన్సీలకు గత ప్రభుత్వం పడ్డ రూ.3.5 కోట్లను మా ప్రజా ప్రభుత్వం చెల్లించింది. తెలంగాణ ఏర్పడే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో 24.85 లక్షల మంది విద్యార్దులుంటే మీరు దిగి పోయే నాటికి 18.06 లక్షలకు విద్యార్దుల సంఖ్య పడిపోయింది అని అన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ "విమోచన" ప్రజాపాలన దినోత్సవం

మొదటి పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. అయితే గత కొంతకాలంగా సెప్టెంబర్ 17 మీద వివాదాలు నెలకొంటున్నాయి. నైజాం ప్రజలకు విముక్తి కలిగిన రోజును ఎలా సెలెబ్రేట్ చేసుకోవాలో ఒక ఖచ్చితమైన పేరేమీ లేదు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో గత కొన్నేళ్లుగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 17పై కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 17ను "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" పేరుతో కార్యక్రమాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఆరోజు రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండా ఎగురవేయాలని తెలియ జేసింది. ఆయా జిల్లాల్లో జాతీయ జెండా ఎగురవేసే ప్రజాప్రతినిధుల వివరాల లిస్టును ప్రభుత్వం విడుదల చేసింది. ఈ కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# రైతు కూలీ జనం చేసిన వీరోచిత పోరాటం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. పోరాడితే పోయేదేమీ లేదన్న తెగింపుతో భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం రైతుకూలీ జనం తిరగబడిన అపూర్వ ఘట్టం. చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం. ఉక్కు సంకల్పంతో ప్రాణాలను తృణప్రాయంగా భావించి పోరాడిన వీరులు, వీరవనితలూ ఎందరో. రాజ్య వ్యవస్థపట్ల సమాజంలో అసంతృప్తి రగిలినప్పుడు జరిగేవే సామాజిక ఉద్యమాలు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో హైదరాబాద్ సంస్థానంలో ఆహార ధాన్యాల కొరత విపరీతంగా ఏర్పడింది. ధాన్య సేకరణ కోసం ప్రభుత్వం అనేక ఫర్మానాలను జారీ చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు రైతులు లెవీ ధాన్యాన్ని కొనాల్సి రావడం, ధాన్య సేకరణతో తెలంగాణలోని చిన్న, మధ్య తరగతి రైతాంగం, రైతు కూలీల్లో అసంతృప్తి ప్రబలింది. తెలంగాణలో నాగు అనే వడ్డీ వ్యాపారం రైతులను కూలీలుగా మార్చింది. ఇన్ని ప్రజా వ్యతిరేక విధానాలను సహించలేని ప్రజలు నిజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థను అంతం చేయడం, పన్నుల నిరాకరణ, మద్యపాన నిషేధం, వడ్డీ వ్యాపారాన్ని నిర్మూలించాలంటూ సాగించిన ఈ రైతాంగ సాయుధ పోరాటం భారత దేశ రైతాంగ పోరాటాల్లో ఒక మహత్తర విముక్తి పోరాటం. చైనాలో తప్ప ఆసియాలో ఇంత పెద్ద రైతాంగ పోరాటం ఎక్కడా జరగలేదు. ఈ పోరాటం వల్ల తెలంగాణలో పాలన, రాజ్యాంగ సంస్కరణలు, పాఠశాలలు, పౌర హక్కులు, ఉద్యోగ నియామకాలు మొదలైన అంశాల్లో ప్రజల్లో చైతన్యం పెరిగింది. ఆంధ్రమహాసభ ప్రారంభించిన ఉద్యమం ప్రాంతీయ ఆర్థిక రాజకీయ ఆకాంక్షలు, మధ్య తరగతి, శిష్టవర్గాల అభిమతాలను రాజకీయ అలజడులను ప్రతిబింబించింది. 1936 నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంతంలో తన కార్యక్రమాలను ప్రారంభించి కాలక్రమంలో తెలంగాణ రైతు ఉద్యమానికి నాయకత్వం వహించింది. 1944- 46 మధ్యకాలంలో తెలంగాణ అంతటా కమూనిస్టు పార్టీ కార్యక్రమాలు విస్తరించి ఆంధ్రమహాసభ తీర్మానాలను చేజిక్కించుకొని పెద్ద ఎత్తున రైతు ఉద్యమం ప్రారంభం కావడానికి అనువైన వాతావరణాన్ని ఏర్పర్చారు. 1946లో ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులు, రాజకీయ సామాజిక పరిస్థితులు రైతాంగ పోరాటం ప్రారంభం కావడానికి దోహదపడ్డాయి. 1946 జూలై 4న లాఠీలు, కొడవళ్లు పట్టుకొని వేలాది మంది రైతులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి దేశముఖ్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే దేశ్‌ముఖ్‌లు ఏర్పాటు చేసుకున్న కిరాయి గూండాలు జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య నేలకొరిగాడు. కొమరయ్య వీర మరణంతో ఉద్యమం ఉధృతమై సాయుధ పోరాటానికి నాంది పలికింది. నిజాం ప్రభుత్వానికి దేశ్‌ముఖ్‌లు, బడా భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మొదట్లో తిరుగుబాటు ఆకస్మికంగా ప్రారంభమైంది. కమ్యూనిస్టులు, ఆంధ్రమహాసభ, దళితులు రైతాంగ ఉద్యమానికి నైతిక మద్దతును అందించారు. 1948లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రెండో సమావేశంలో తెలంగాణ రైతాంగ పోరాటాన్ని ఒక విప్లవ పోరాటంగా కొనసాగించాలని తీర్మానించారు. రైతులందరినీ సైన్యంగా ఏర్పర్చి గెరిల్లా పోరాటం చేశారు. నిజాం ప్రభుత్వం ఎదుర్కొంటున్న కల్లోల పరిస్థితులను, ప్రజల భయాందోళనలను గుర్తించిన భారత ప్రభుత్వం 1948, సెప్టెంబర్ 13న భారత సైన్యాన్ని హైదారాబాద్‌కు పంపించింది. తెలంగాణ ప్రాంతంలో రజాకార్లు కాశీం రజ్వీ సృష్టించిన అరాచకం, దారుణ, మారణకాండలకు అడ్డుకట్ట వేయడానికి, శాంతి భద్రతలను కాపాడటానికిగాను పోలీస్ చర్యను జరిపి హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసారు. ఈ చర్య అనంతరం కూడా భారత కమ్యూనిస్టు పార్టీ సాయుధ రైతాంగ పోరాటాల్ని కొనసాగించాలని నిర్ణయించడం వివాదాస్పదంగా మారింది. నిజానికి పోలీస్ చర్య సర్వసమ్మతం కాకపోయినా అత్యావశ్యక చర్య అయింది. రజాకార్లను అణిచివేసి నిజాం పాలనను అంతం చేసి సైనిక ప్రభుత్వాన్ని నెలకొల్పడంతో తెలంగాణ ప్రాంతంలో కొనసాగుతున్న రైతు ఉద్యమాన్ని అణిచివేయడంపై కేంద్రం దృష్టి కేంద్రీకరించినది. ఈ చర్యలో భాగంగా భారత సైన్యం కమ్యూనిస్టు దళాలను అణిచివేయడానికి సకల ప్రయత్నాలు చేసింది. వీటన్నింటి ప్రభావంతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఉపసహంరించుకోవాల్సి వచ్చింది. అంతిమంగా ఐదేండ్ల పాటు కొనసాగిన ఈ వీరోచిత రైతాంగ పోరాటంలో వివిధ స్థాయిలకు చెందిన రైతులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ ఉద్యమం మొట్టమొదటిసారిగా కౌలుదారు, భూమిలేని రైతు కూలీలను ఏకం చేసింది. పేద రైతులు బలం పుంజుకోగలిగారు. ముఖ్యంగా వెట్టిచాకిరికి గురవుతున్న గిరిజన రైతులు వెట్టి నుంచి విముక్తి పొందారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రభావంతో సుమారు పది లక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచారు. తెలంగాణ రైతు ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసింది. భూస్వామ్య వ్యవస్థ బలహీనపడి రైతాంగంలో ఐక్యత బలపడింది. రజాకార్లకు వ్యతిరేకంగా పుచ్చపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చంద్ర రాజేశ్వరరావు, దేవులపల్లి వెంకటేశ్వరరావు నాయకత్వంలో రైతాంగ పోరాటం తీవ్ర రూపం దాల్చింది. 1947 సెప్టెంబర్ 11న నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోరాట కాలంలో గ్రామరక్షక దళాలు రక్షణ వ్యవస్థగా ఏర్పడ్డాయి. సర్దార్ వల్లభ బాయ్ పటేల్ హైదరాబాద్‌లో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని పార్లమెంట్లో ప్రస్తావించారు. సుమారు 4000 గ్రామాలను కమ్యూనిస్టులు తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూస్వాముల భూములను భూమిలేని పేదలకు రైతుకూలీలకు పంచారు.

# రెండేళ్లలో పూర్తిస్థాయిలో నియోజకవర్గ అభివృద్ధి

- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): పదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పదేళ్లపాటు విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది తప్ప ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెబ్బేరు మండల కేంద్రంలో చేపట్టిన పలు కార్యక్రమాలకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో 56మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేద కుటుంబంలోని పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్లల పెళ్లిల కోసం ఇది వరకు ఇస్తున్న లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా త్వరలో తులం బంగారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పాఠశాల విద్యార్థులకు డ్రస్సులు, ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించారని ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు డ్రస్సులు తయారు చేయడం ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి వారికి 16500 రూపాయలను అందజేస్తుందనీ ఇండ్లు దెబ్బతిన్న బాధితులు వారి వివరాలను తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రుణమాఫీ అందని రైతులు ఆందోళన చెందకూడదని ప్రతి ఒక్కరికి అరుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తదనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి మండల కేంద్రంలో ఒక ఎడ్యుకేషన్ ఇంటిగ్రేటెడ్ హబ్బు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిని సౌమ్య సన్మాన కార్యక్రమానికి వారు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని క్రీడలతోనే ఉన్నత స్థాయి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. అనంతరం క్రీడాకారిణి సౌమ్యను సన్మానించారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడా శాఖ అధికారులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ మహోత్సవాలు

- పిల్లలకు శారీరక ,మానసిక అభివృద్ధి ప్రాముఖ్యత



నేరేడుచర్ల, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ మాస ఉత్సవాలు జరుగుతున్నాయని అంగన్వాడి సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. నేరేడుచర్ల మండలంలోని రామాపురం అంగన్వాడీ కేంద్రంలో ఈ.సీ.సీ.ఈ డే ,న్యూట్రిషన్ డే జరిగింది. ప్రీ స్కూల్ పిల్లలకు రాయడం, చదవడం పుస్తకాలను కుడి నుండి ఎడమకు ఏ విధంగా పుస్తకాన్ని తిరిగి వేయాలి. ఈ కార్యక్రమంలో నేర్పించడం జరిగింది. నర్సరీ ఎల్కేజీ ,యూకేజీ పిల్లలకు విడివిడిగా కార్యక్రమాలు నేర్పించడం జరుగుతుంది. ఆటపాటలతో విద్యను అందించడం వారి సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలియజేశారు. గర్భవతులు బాలింతలు ఆరోగ్యంతో పాటు శిశువులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషకాహార ప్రాధాన్యత వంట చేసే విధానంలో మార్పులు చేయడం వల్ల పోషకాలు నష్టపోకుండా ఎలా వంట చేయాలి అని డెమో స్టేషన్ ద్వారా తెలియజేయడం జరిగింది. ప్రతినెల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బరువులు ఎత్తులు తీసి తల్లులకు పోషణ గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా అంగన్వాడి టీచర్ల ద్వారా చేస్తున్నామని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రం యొక్క సేవలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆర్. ప్రీతి పి.అన్నమ్మ ఎంపీ.పీ ఎస్ హెడ్మాస్టర్ ప్రధానోపాధ్యాయులు వై.అనంతరెడ్డి గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరదలతో రైతులకు తీరని నష్టం

- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- రైతులకు ఎకరాకు 15000 ఇవ్వాలి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు పెరుమల్ల సతీష్



పాలకీడు, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు పేరుమల్ల సతీష్ డిమాండ్ చేశారు. బుధవారం పాలకీడు మండలంలోని వరదల వల్ల నష్టపోయిన వివిధ పంట పొలాలను సందర్శించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. పంటలు పండాలని చాలా నమ్మకంతో రైతులు నాట్లు వేసుకుంటే అకాల వర్షాల వల్ల పంట పొలాలు అన్ని కొట్టుకొని పోయినాయని పొలంలో ఇసుకమేటలు ఏర్పడ్డాయి కావున ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంట పొలాలను గుర్తించి ప్రతి ఎకరాకు పంట నష్టం కింద 15000 రూపాయలు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మంద నాగయ్య కరుణాకర్ పున్నయ్య దాసు నవీన్ రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మెడికల్ ఆఫీసర్స్ తో డిఎం అండ్ హెచ్ఓ సమీక్షా



ములుగు జిల్లా, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు 500 గ్రామాలకు గాను 445 గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది . మిగిలిన గ్రామాల్లో వైద్య శిబిరాలను ,రెండు రోజుల లో కంప్లీట్ చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు చెప్పారు.ఈ సమీక్ష సమావేశంలో ఇతర ఆరోగ్య కార్యక్రమాలైనా గర్భిణీ స్త్రీల నమోదును జిల్లా లక్ష్యాన్ని 100కు 100 శాతం నమోదు చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశించారు అటు తర్వాత వ్యాధి నిరోధక కార్యక్రమ సమీక్షలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డ్యూలిస్టును పోర్టల్ లో నమోదు చేయగా, కొంత మిగిలి ఉన్న డ్యూ లిస్టును,రాయిని గూడెం, వాజేడు ఆరోగ్య కేంద్రాలు, పోర్టల్ లో తొందరగా నమోదు చేయాలని ఆదేశించారు.

# అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యుత్ ఇంజనీర్




ఆత్మకూరు ), సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఆత్మకూరు పట్టణంలో బుధవారం భార్గవి నగర్లో గల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా విద్యుత్ ఇంజనీర్ శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో సమావేశమై ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు జిల్లా అధికారిని సన్మానించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు సర్కిల్ జిల్లాలో మొదటి స్థానం సంపాదించిందని, అదేవిధంగా టార్గెట్ వసూలు చేయడంలో ముందు ఉన్నదని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఆత్మకూరు విద్యుత్ ఉద్యోగులను ప్రశంసించడం అభినందనీయం అన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇటి కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ,లైన్ మెన్ లు భాస్కర్ రెడ్డి, మోయిజ్, నవీన్, భాస్కర్ గౌడ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కిశే జి.కృష్ణా రెడ్డికి నివాళులర్పించిన డా.ఆదిత్య రెడ్డి



వనపర్తి నియోజకవర్గ, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): దేవరకద్ర ఎమ్మెల్యే శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి,తండ్రి జి.కృష్ణా రెడ్డి గత వారం రోజుల క్రితం మరణించిన సంగతి తెలుసుకొని, బుధవారంవారి స్వగ్రామం నందు దేవరకద్ర శాసనసభ్యులు జీ.మధుసూదన్ రెడ్డిని డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి (ఏఐపిసి కోఆర్డినేటర్) వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన యాదవ్ దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నేతలు



వనపర్తి నియోజకవర్గ, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల నూతన ఎస్సైగా ఇటీవల బదిలీపై పెద్దమందడి మండలానికి వచ్చిన యుగంధర్ రెడ్డిని పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని సన్మానించారు.హౌఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, కుప్పి రెడ్డి బాలరెడ్డి, గౌనికాడి కృష్ణయ, గౌనికడి వెంకటాన్న ,గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు గణేష్ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ విగ్రహా మండపాలు ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరు శాంతిభద్రతలకు లోబడి ఉండాలని, పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆయకట్టు తూము లీకేజి సమస్యలను తీర్చిన జి సుదర్శన్ రెడ్డి



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో చిన్న మందడి నుండి అల్వాల చెరువుకు వచ్చే కట్టు కాలువ తెగిపోవడం వల్ల చెరువుకు వచ్చే నీళ్లు వృధాగా పోవడం జరిగింది.

ఇది గమనించిన జి సుదర్శన్ రెడ్డి ఇట్టి సమస్యను శాశ్వత పరిష్కారం కొరకు ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. చెరువు వెనకాల ఉన్నటువంటి రైతులకు తూముల నుండి నీళ్లు వృధాగా పోవడం వల్ల అక్కడ ఉన్నటువంటి రైతులకు ఇబ్బంది కలుగుతుందని తెలిసి ఆయకట్టు కింద ఉన్న రైతులకు తుమ్ముల ద్వారా వచ్చే నీళ్లు వలన ఎలాంటి ఇబ్బంది సమస్య లేకుండా పనులు చేయడం జరిగింది. కార్యక్రమంలో దానయ్యల బాలస్వామి, పెద్ద అంజన్న, బాలన్న, నాగన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్రెటరీ ని నిర్బంధించిన గ్రామస్తులు

భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం రాచుల పల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ రంగుల రవి విధుల్లో అలసత్వం వహిస్తున్నాడని ఆగ్రహించిన గ్రామస్తులు సెక్రటరీని పంచాయతీ ఆఫీసులో నిర్బంధించి రూముకు తాళం వేశారు.రోజుల తరబడి భారీ వర్షాలు కురుస్తూ ఊరంతా జ్వరాల బారిన పడ్డారని, రోడ్లన్నీ బురదమయం అయితే కనీసం ఊర్లో బ్లీచింగ్ కూడా కొట్టించడం లేదని, గ్రామపంచాయతీ కార్యాలయం ముందే పెద్ద బురదగుంట ఉన్నాకుడా సెక్రెటరీ స్పందించడం లేదని ఆందోళన చేపట్టారు. విధులకు సైతం సరిగ్గా హాజరవడం లేదని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఎస్సై

- డీజేలకు అనుమతి లేదని స్పష్టం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- అమరచింత ఎస్సై సురేష్



అమరచింత, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో రామ్ నగర్ వినాయక విగ్రహ మండపాలను అమరచింత ఎస్సై సురేష్ వారి సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తగ్గ సూచనలు ఇచ్చారు. డిజె సాంగ్స్ పెద్దగా పెట్టరాదు శద్దాల వలన ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదు స్కూల్ పిల్లలు హెూంవర్క్ చేసుకునే టైంలో డీజే సాంగ్స్



బంధు చేయాలి పూజా కార్యక్రమంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్ పద్ధతి పాటించాలి నిమజ్జనంనకు తీసుకపోవు సమయమందు చిన్నపిల్లలు ట్రాక్టర్ ట్రైల కింద పడి అవకాశం ఉంది కావున ట్రాక్టర్కు ఇరువైపులా కాపలా ఉండాలి మద్యం సేవించి వినాయకుల విగ్రహానికి దగ్గరికి రానీయకుండా చూసుకోవాలి ఊరేగింపుకు తీసుకుపోయే సమయంలో ఎవరు కూడా మద్యం సేవించరాదు ఇట్టి నిబంధనలు ఉల్లంఘించినచో చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయని అవగాహన కల్పించారు. వారి సిబ్బందితో భారీ బందోబస్తు నడుమ అమరచింత పట్టణ కేంద్రంలో నిమజ్జన వేడుకలు నిర్వహించారు.

# 18 సం.లు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టినందున నూతన ఓటరు నమోదు, చిరునామా మార్పు, పోలింగ్ కేంద్రం మార్పుకు అవకాశం కల్పించినట్లు వివరిం చారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో బూతు స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్బహించి అర్హులైన ప్రతి ఒక్కరిని నూతన ఓటరుగా నమోదు చేస్తారని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, ఓటరు జాభితా, ఓటరు గుర్తింపు కార్డులో గుర్తించిన వ్యత్యాసాల తొలగింపు, ఓటరు జాబితాలో అస్పష్టమైన, పేలవమైన, నాణ్యతలేని గుర్తించిన ఫోటోలు స్థానంలో మంచి నాణ్యత గల స్పష్టంగా ఉన్న ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. 1.1.2025 ప్రామాణికంగా తీసుకుని నూతన ఓటరు నమోదు, ఓటరు జాభితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రం మార్పు, మరణించిన వ్యక్తుల ఓటు హోసక్కు తొలగింపు తదితర అభ్యంతరాలపై 19.10.2024 నుండి 28.10.2024 వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాభితా పరిశీలనకు అందుబాటులో ఉంచడం జరిగుందని, పరిశీలించి ఏదేని పొరపాట్లు ఉంటే నిర్ణీత ఫారాన్ని సమగ్రంగా పూర్తి చేసి బూతు స్థాయి అధికారులకు అందచేయాలని ఆయన పేర్కొన్నారు. ముసాయిదా ఓటరు జాభితా 29.10.2024 ప్రకటించబడుతుందని, అట్టి ముసాయిదాపై 29.10.2024 నుండి 28.11.2024 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని వచ్చిన అభ్యంతరాలను 24.12.2024వ తేదీ వరకు పరిష్కరిస్తారని అన్నారు.అభ్యంతరాలు పరిష్కారం తదుపరి 1.1. 2025 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తారని, 6.1.2025 తేదీన తుది ఓటరు జాభితా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నిండా నిర్లక్ష్యం ప్రమాదపుటంచున వంతెన

- మరచిన పర్యవేక్షణ నిర్వహణ
- అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం



దేవరకద్ర, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): కురుస్తున్న భారీ వర్షాలకు వరదలతో వాగు ఉగ్రరూపంగా ఉప్పొంగడంతో పెద్దఎత్తున వంతెన భారీగా దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం శంకరమ్మ పేట మరియు దంతనూరు రెండు గ్రామాల కలిపే వంతెన డేంజర్ గా ఉండడంతో ఎప్పుడు పడిపోతుందని బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని రాకపోకలు కొనసాగిస్తున్నామని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మారుమూల పల్లెల రోడ్ల సంగతి దేవుడేరుగు గాని మండల, పట్టణాలను కలిపే గ్రామీణ రోడ్లు ప్రస్తుతం వరద దెబ్బకు ధ్వంసమవుతున్నాయి. గత ఏడాది దెబ్బతిన్న రోడ్లకు ఇప్పటి వరకు మరమ్మతులు జరగకపోగా గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రోడ్లు వంతెనలు మరింత దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రెండు గ్రామాలను కలిపే వంతెన కొట్టుకుపోయినప్పటికీ ఇప్పటి వరకు ఆ వంతెనను పునర్ నిర్మించలేదు. ప్రతీఏటా అధికారులు మరమత్తులు, పునర్ నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపించడం షరా మామూలే అన్న చందంగా మారుతుండడం సహజంగా మారింది. దీంతో బ్రిడ్జి వంతెన ఏమాత్రం కూలిపోయిన పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతోపాటు ఏదైనా జరగరానిది జరిగితే అందుకు ఎవరు ఎవరికి ఎవరు బాధ్యులు అంటూ గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నిత్యం ఈ వంతెనల మీదుగా వందలాది వాహనాలు, వివిధ గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు.ఇక వర్షాకాలం, ఏ సమయాన భారీ వర్షాలకు బ్రిడ్జిలు కొట్టుకుపోతాయో లేక కూలిపోతాయోన్న భయాందోళనలతో గ్రామీణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుభకార్యాలు జరిగినా,ఎవరైనా చనిపోయినా ఇటు వారు అటు, అటు వారు ఇటు వచ్చిపోతుంటారు. వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్న వేళ వాటిపై ఉన్న వంతెనలు పర్యవేక్షించి భద్రతను చూడాల్సిన శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో ప్రమాదం పొంచి ఉంది.అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వంతెన ధ్వంసమయ్యే అవకాశమున్నట్లు వాహనదారులు తెలుపుతున్నారు. వంతెనకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయకుంటే ప్రమాదమే అంటున్నారు వాహన దారులు. ప్రమాదకరంగా మారిన రెండు గ్రామాలను కలిపే వంతెనను దృష్టిలో పెట్టుకొని నూతనంగా వంతెన నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రెండు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ పాలనా విభాగం పనితీరు భేష్





- కేయు పాలక మండలి సభ్యులు పుల్లూరు సుధాకర్




హన్మకొండ కేయు, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగాన్ని కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు పుల్లూరు సుధాకర్ సందర్శించి విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విభాగం పనితీరును పరిశీలించారు. ఈ సందర్బంగా కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి విభాగం పనితీరు బాగుందని విద్యార్థుల ప్రయోజనార్థం లైబ్రరీ ఏర్పాటు, తరగతుల నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళ విద్యార్థులకు ప్రత్యేక వాష్ రూమ్ ల ఏర్పాటు, రిటైర్డ్ ప్రొఫెసర్లతో గెస్ట్ లెక్చర్ ల కార్యకమాలు మొదలగు కార్యకమాలతో విభాగం పనితీరు చాలా ఉన్నతంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా విభాగం సీనియర్ ప్రొఫెసర్ మరియు చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో జరిగిన నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, పంట, పశు సంపద నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు, కల్నల్ కెపి సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప కాగి, ఎస్ కె కుష్వాహ, టీ. నియలకన్సన్, డాక్టర్ శశివర్దన్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, సెక్రెటరీ మైన్స్ అండ్ జియలజీ సురేంద్రమోహన్ తదితరులకు రోడ్లు భవనాల అతిథి గృహంలో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర రావు, తొర్రూరు ఆర్డిఓ నరసింహారావు, మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులు, అనంతరం కేంద్ర బృందం సభ్యులు మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలోని వరద బాధితులు బొడ్డు కోటమ్మ, ఉల్లోజు పద్మం-బిక్షం, లతో మాట్లాడారు. పురుషోత్తమయి గూడెం వంతెనెను సందర్శించి సీతారాం తండాలోని గృహాలను చూసి, ఇస్లావత్ మంగీలాల్ కవిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వరద ప్రభావం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డోర్నకల్ మండలం, ములుకపల్లి గ్రామంలో దర్శన్ లాల్, సోమమ్మ, గృహాని సందర్శించారు. ములకలపల్లి -ఖమ్మం ప్రధాన రహదారి వరదలు దాటికి కొట్టుకుపోయిన బ్రిడ్జిని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లేపల్లి, సీతారాం తండా, ములుకలపల్లి, అబ్బాయిపాలెం, గాలివారిగూడెం గ్రామాలలో వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి వివరాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా చూశారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలపై కేంద్ర సభ్యులకు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, వివరించారు. ఈ బృందం పర్యటన వెంట జిల్లాకు సంబంధించిన సంబంధిత అధికారులు గ్రామాల ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# అటవీశాఖ అమరవీరుల సేవలు మరువలేనివి

- జిల్లా అటవీ శాఖ అధికారి భోగ నికిత



కామారెడ్డి : అటవీశాఖ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఆటవిశాఖ అధికారి భోగా నికిత అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ శాఖ అమరవీరుల జాతీయ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు సంబంధించి అక్బరుద్దీన్, గంగయ్య తో పాటు ఇటీవల గుత్తి కోయల చేతిలో మృతి చెందిన చెలిమెల శ్రీనివాసరావు లా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరుల త్యాగాలకు వెలకట్టలేమన్నారు. విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవద్దన్నారు. ముందు ముందు విధి నిర్వహణపై ధైర్యంగా అందరు కలిసి అటవీ సంరక్షణకు కృషి చేయాలన్నారు. డివిజనల్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ అటవీశాఖ జాతీయ దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులు రమేష్, ఓంకార్, వాసుదేవ్, అటవీ సిబ్బందితోపాటు మెడికల్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ప్రమోద్ కుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ సభ్యులను కలిసిన టిఎంఎస్ఆర్యు నాయకులు



వరంగల్, సెప్టెంబర్ 11 (తీన్మార్ న్యూస్): దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రెప్రెజెంటేటివ్స్ యూనియన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ కు చట్టబద్ధమైన పని పద్ధతులు కల్పించాలని, మరియు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించింది. ఈ వినతి పత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ద్వారా కేంద్ర కార్మిక శాఖ మంత్రికి పంపడం జరిగింది. ఇద్దరు పార్లమెంటు సభ్యులు టీ ఎం ఎస్ ఆర్ యు బృందానికి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎంఎస్ఆర్యు రాష్ట్ర కార్యదర్శి సభ్యులు,ఐల్లయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, సతీష్ వరంగల్ జిల్లా ఆద్యకులు కిరణ్, కార్యదర్శి నరేష్ ఉప అధ్యక్షులు సుదీర్ మరియు జాయింట్ సెక్రెటరీ కృష్ణ పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో భద్రాచలం

- నీట మునిగిన స్నానాల ఘాట్
- మూడు రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు
- గోదావరి పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఆంక్షలు



భద్రాచలం: పోలవరం ముప్పు, శబరి ఉగ్రరూపం, తాలిపేరు ప్రాజెక్టు వరదతో భద్రాచలం వద్ద గోదావరి క్షణక్షణానికి పెరుగుతోంది. దాంతో భద్రాద్రి జనం భయం భయంగా గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి తోడు కరకట్ట బలహీనం.. రామయ్య పట్టణానికి పెనుముప్పు తప్పదని భద్రాద్రి మరో ఇంద్రకీలాద్రి అవుతుందేమోనన్న ఆందోళనలో ఏజెన్సీ వాసులు ఉన్నారు. పది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏజెన్సీ వ్యాప్తం గా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఈ నీరంతా గోదావరిలో కలుస్తుండ టంతో మంగళవారం ఉదయం నుంచి భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరుగుతోంది. ఎగువ ప్రాజెక్ట్ అయిన శ్రీరామ్ సాగర్, కడెం, ఇంద్రావతి నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా దండకారణ్యంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టులు సైతం తమ ఉగ్ర ప్రతాపాన్ని చూపించడంతో భద్రాచలం వద్ద 47 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. మంగళవారం సాయంత్రానికి రెండవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. రాత్రికి 50 అడుగుల మేర చేరి తుది హెచ్చరికకు చేరువైలా ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. క్షణక్షణం గోదావరి పెరుగుతుండటంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

## నీట మునిగిన స్నానాల ఘాట్

గోదావరి ప్రభావంతో స్నానాల ఘాటుతో పాటు నిమజ్జన ఘాటు సైతం నీటిలో మునిగిపోయాయి. రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులను గోదారి పరిసర ప్రాంతాల వద్దకు రానివ్వకుండా నిషేధాజ్ఞలు అధికారులు జారీచేశారు. పోలీసులు పహరా కాస్తున్నారు. గోదారమ్మ శాంతించకపోతే గణేష్ నిమజ్జనంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. గోదావరి వంతెన పై గాని కరకట్ట పరిసర ప్రాంతాల్లో గాని ఎటువంటి ఫొటోషూట్లు, సెల్ఫీ వీడియోలు తీయరాదని నిబంధన అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ప్రభుత్వానికి పట్టణీకరణపై అధిక దృష్టి

- పేద రాష్ట్రాలకు ఎక్కువ సాయం చేయాల్సిందే
- విలేకర్ల సమావేశంలో పదహారో ఆర్థిక సంఘం
- చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా
- రాజ్యాంగంలోని నియమమదే



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం నగరాల అభివృద్ధి, పట్టణీకరణపై ఎక్కువగా దృష్టి సారించిందనీ, రోజురోజుకి జనాభా పెరుగుతున్న క్రమంలో ఇది మంచి పరిణామమేనని పదహారో ఆర్థిక సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా వ్యాఖ్యానించారు. అయితే పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన్నే ఉంటుందని ఆయన తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన ఆర్థిక సంఘం ప్రతినిధుల బందంతో మంగళవారం బేగంపేటలోని ప్రజా భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు హరిత, కృష్ణభాస్కర్ తదితరులు హాజరయ్యారు.అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పనగారియా మాట్లాడుతూ దేశంలో అత్యంత పేదరికం ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఇతోధికంగా సాయం చేయాల్సిందే నని అన్నారు. ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన నియమమేనని తెలిపారు. అదే సమయంలో వృద్ధిరేటుతోపాటు స్థూల జాతీయోత్పత్తిలో ముందున్న రాష్ట్రాలకు కూడా ఆర్థిక సాయాలు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఆర్థిక సంఘాలన్నీ కేంద్రానికి ఇదే రకమైన సిఫారసులను చేస్తుంటాయని పేర్కొన్నారు. పదహారో ఆర్థిక సంఘం అందుకు భిన్నంగా ముందుకెళ్లబోదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వంతో నిర్వహించిన సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఆర్థిక సంఘం, కేంద్రానికి చేయబోయే సిఫారసులు, సూచనలు, సలహాల గురించి వివరించామని తెలిపారు. పట్టణీకరణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, మహిళాభ్యుదయానికి అధిక నిదులివ్వాలంటూ ఇక్కడి ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందన్నారు. ఆ విజ్ఞప్తిని ఆర్థిక సంఘం సానుకూలంగా పరిశీలిస్తుందని హామీనిచ్చారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటాల పంపకం, సెస్‌లు, సర్ ఛార్జీలు తదితరాంశాలన్నీ విధానపరమైనవనీ, వాటిలో ఆర్థిక సంఘం జోక్యం చేసుకోబోదని పనగారియా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కేంద్ర పన్నుల్లో కేవలం 31 శాతాన్నే రాష్ట్రాలకు పంచుతున్నామనే వాదనలో వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. 41 శాతం మేర ఆ నిధులను పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. 'ఆర్థిక సంఘం చేసే సిఫారసులను కేంద్రం పట్టించుకోనప్పుడు అసలు ఆ సంఘం ఉండి ఏం ప్రయోజనం..?' అని అడగ్గా పనగారియా జవాబివ్వకుండా దాటవేయ టం గమనార్హం. మీడియా సమావేశంలో పదహారో ఆర్థిక సంఘం సభ్యులు అజరు నారాయణ్ ఝా, అన్నీ జార్జ్ మాథ్యూస్, డాక్టర్ మనోజ్ పాండా, సౌమ్య శాంతి ఘోష్, కార్యదర్శి రిత్విక్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలల్లో పార్టీలు

హైదరాబాద్: తెలంగాణలో పది స్థానాలకు ఉపఎన్నికలు వస్తాయని అందరూ సిద్ధం కావాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్ వేదికగా పిలుపునిచ్చారు. దీనికి కారణం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని హైకోర్టు ఆదేశించడమే. నిర్ణయం తీసుకోకపోతే మళ్లీ సుమోటోగా కేసు విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు హెచ్చరించింది. ఈ తీర్పు తర్వాత బీఆర్ఎస్‌లో ఉత్సాహం కనిపిస్తోంది. ఉపఎన్నికలకు రెడీ అయిపోవాలని అంటున్నారు. కానీ నిజంగా ఆ పార్టీ ఇప్పుడు ఉపఎన్నికలను ఎదుర్కొనే పరిస్థితుల్లో ఉందా అంటే బీఆర్ఎస్ నేతలు కూడా దిక్కులు చూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి క్యాడర్ ఇప్పుడు ఏ మాత్రం ఎన్నికల మూడ్ లో లేదు. చాలా మంది నేతలు పొలిటికల్ సర్వైవర్ కోసం ఇతర పార్టీల్లో చేరిపోతున్నారు. ఇప్పటికే సగం మంది క్యాడర్ పక్క చూపులు చూస్తున్నారని వారి లక్ష్యం స్థానిక ఎన్నికలేనని భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీ ఇటీవల పిలుపునిచ్చిన కొన్ని ఆందోళలను.. పార్టీ క్యాడర్ ఎవరూ పట్టించుకోలేదు. చివరికి కవిత అరెస్టు సమయంలో.. విడుదలైన సందర్భంలో చేయాలనుకున్న కార్యక్రమాలను కూడా అనుకున్న విధంగా చేయలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం.. కవిత అరెస్టు , పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక చోట్ల డిపాజిట్లు కోల్పోవడం వంటివి ఆ పార్టీ క్యాడర్ నైతిక స్థైర్యాన్ని గట్టి?గనే దెబ్బతీశాయి.పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వారిపై అనర్హతా వేటు పడితే ఉపఎన్నికలు వస్తాయి. మరి ఈ పది సీట్లలో బీఆర్ఎస్ గట్టిగా పోటీ ఇచ్చే నియోజకవర్గాలు ఎన్ని ఉన్నాయంటే చెప్పడం కష్టం.బలమైన నేతల కొరత ఉంది. అధికారంలో లేకపోవడం పెద్ద మైనస్. కాంగ్రెస్ పార్టీకి అధికారం ప్లస్. పైగా బీజేపీ రేజ్ లో ఉంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తామే ప్రతిపక్ష మని అంటున్నారు. ఇప్పుడు ఎలాంటి ఉపఎన్నికలు వచ్చినా బీజేపీ గట్టిగా పోరాడుతుంది. ప్రదాన పోటీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయం బీఆర్ఎస్ వ్యూహకర్తలకు తెలియనిదేం కాదు. అయినా ఉపఎన్నికలకు రెడీ కావాలని క్యాడర్ కు పిలుపునిస్తున్నారు. అనర్హతా పిటిషన్లపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పీకర్ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. అనర్హతా పిటిషన్లన్నీ స్పీకర్ ముందు పెట్టాలని సూచించింది. నిజానికి స్పీకర్ కార్యదర్శికి ఈ వ్యవహారంలో నామ మాత్రమైన పాత్ర ఉంటుంది. పూర్తి అధికారం స్పీకర్ దే. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం .. తన వద్దకు వచ్చిన అనర్హతా పిటిషన్లపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్ ఒక్కరికే ఉంది. ఫలానా సమయంలోపు పరిష్కరించాలన్న రూల్ చట్టంలో లేదు. శాసన అధికారాల్లోకి కోర్టులు కూడా చొరబడలేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. అందుకే కోర్టు నేరుగా స్పీకర్ కు ఎలాంటి ఆదే?శాలు జారీ చేయలేదు. అంటే.. స్పీకర్ నిర్ణయం మేరకు ఉంటుంది. నాలుగు వారాల తర్వాత కోర్టు విచారణ జరిపినా స్పీకర్ ను ఆదేశించలేదని చెబుతున్నారు. అయితే కోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేసినా.. అప్పీల్ పిటీషన్లు ఉండనే ఉంటాయి. అందుకే ఎమ్మెల్యేలపై అనర్హతా అనేది బీఆర్ఎస్ చేస్తున్నంత సులువుగా అయ్యేది కాదని.. కానీ కాంగ్రెస్ అనుకుంటే మాత్రం వచ్చేస్తాయని చెబుతున్నారు. ఉపఎన్నికలు రావాలని కాంగ్రెస్ అనుకుంటే.. అనర్హతా పిటిషన్లు ఆమోదించడం కన్నా.. వారితో రాజీనామాలు చేయిస్తుంది. అప్పుడు ఉపఎన్నికలు వస్తాయి. అలా కాకుండా అనర్హతా వేటు వేసే అవకాశాలు ఒక్క శాతం కూడా ఉండవని అంచనా వేస్తున్నారు. ఈ విషయం తెలుసు కాబట్టే బీఆర్ఎస్ పార్టీ మారకండా ఉన్న తమ ఎమ్మెల్యేలకు మరింత భయం ఉండేలా ఉపఎన్నికల గురించి ప్రకటనలు చేస్తున్నారన్న అభిప్రాయం రాజకీయాల్లో వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో పండిపోయిన కేసీఆర్ లాంటి నేతలకు.. ముఖ్యంగా ఉపఎన్నికల రాజకీయాల్లో మాస్టర్స్ చేసిన కేసీఆర్‌కు ఇప్పుడు పరిస్థితి అనుకూలంగా ఉందో తెలియదా అని బీఆర్ఎస్ క్యాడర్ కూడా సర్ది చెప్పుకుంటున్నారు.

# మీడియా ముసుగులో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు..

- రిపోర్టర్ గా పెట్టిస్తానట్టు అధిక మొత్తంలో డబ్బులు వసూలు..
- అక్రిడేషన్ కార్డ్స్, ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు..
- వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి..



వేములవాడ: అక్రిడేషన్ కార్డ్స్ , ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు..మీడియా ముసుగులో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు చేసినట్లు వేములవాడ ఏఎస్పి ఎస్ శేషాద్రి రెడ్డి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలం చింతలఠాణ ఆర్ అండ్ ఆర్ కాలానికి చెందిన చొక్కారపు వనజ అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుండి తాను ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని వేములవాడ చుట్టూ ప్రక్క గ్రామాలకు చెందిన యువకులను మోసపూరితమైన మాటలు చెప్పి ప్రింట్ %ు% ఎలెక్ట్రానిక్ మీడియా నందు రిపోర్టర్లుగా పెట్టిస్తానని, మోసాలకు పాల్పడుతుందని తెలిపారు. జిల్లాలో తనకు చాలామంది పెద్ద పెద్ద ప్రభుత్వ అధికారులు పరిచయం ఉన్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాను ఏది చెబితే అదే ప్రభుత్య అధికారులు చేస్తారని నమ్మించి అక్రిడేషన్ కార్డ్స ఇప్పించి కార్డ్ ద్వారా ప్రభుత్య%శీ% నుండి వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల ప్లాట్లు ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డు భూములు ఇప్పిస్తానని మోసాలకు చేస్తుందని అన్నారు. 2019 సంవత్సరంలో మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య వద్ద నుండి దాదాపు 16 లక్షలు తీసుకొని మోసం చేసినది,అదేవిధంగా చందుర్తి మండలంలోని రామన్నపేట గ్రామమునకు చెందిన పేద రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని, తంగళ్ళపల్లి మండలంలోని సారంపెల్లి గ్రామ శివారులో ఇప్పిస్తానని చెప్పి నమ్మించి దాదాపు 10 లక్షల రూపాయలు తీసుకొని చొక్కాల వనజ మోసాలకు పాల్పడుతుందని వెల్లడించారు.మోసపోయిన బాధితుల పిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితురాలని, నిందితురాలికి సహకరించిన మాల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాసును అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని వేములవాడ ఏఎస్పీ తెలిపారు.చొక్కాల వనజ చేతిలో మోసపోయిన భాదితులు ఎవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండి పూర్తి సహకారం అందిస్తామని వేములవాడ ఏఎస్పీ అన్నారు.

# 2025మార్చికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి..



నల్గొండ: యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-2 ఆయిల్ సింక్రనైజేషన్ పనులు ప్రారంభించిన అధికారులు, సిబ్బంది, కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.

ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయలేకపోవడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లోపమే కారణమని భట్టి అన్నారు. నిత్యం సమీక్షలు జరపకుండా ప్రాజెక్టును పక్కన పెట్టడం వల్లే వ్యయం మరింత పెరిగి ఆర్థిక భారం పడిందని డిప్యూటీ సీఎం చెప్పారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.." 8.2.2015న పవర్ ప్లాంట్ పనులకు పునాది పడింది. 17.10.2015న పనులు మొదలుపెట్టారు. 2020 అక్టోబర్ నాటికి రెండు యూనిట్లు, 2021నాటికి మిగిలిన మూడు యూనిట్లు పూర్తి చేయాలని అప్పటి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అనుకున్న సమయానికి అందించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది. ప్రాజెక్టు అనుకున్న సమయానికి పూర్తి చేయకపోవడానికి వారి చిత్తశుద్ధి లోపమే కారణం. నిత్యం సమీక్షలు జరపకుండా ప్రాజెక్టును పక్కకు పెట్టారు. దీంతో ప్రాజెక్టు వ్యయం పెరిగి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడింది. 50శాతం విదేశీ బొగ్గు మరో 50శాతం స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్‌జీటీ)కి చెప్పారు. కాలక్రమంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవడంతో పర్యావరణవేత్తలు కోర్టుకు వెళ్లారు. ఫలితంగా అనుమతులు సస్పెండ్ అయ్యాయి. అప్పుడే ఎన్జీటీకి బీఆర్ఎస్ ప్రభుత్వం సమాచారం ఇచ్చి ఉంటే ప్రాజెక్టు పనుల్లో ఆలస్యం జరిగేది కాదు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ఎన్‌జీటీకి కావాల్సిన పబ్లిక్ హియరింగ్‌ను ఫిబ్రవరి 2024న చేపట్టాం. జులైలో ఈసీ క్లియరెన్స్ తెచ్చాం. ఫలితంగా రెండో యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్ పనులు పూర్తి చేశాం. ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి వారం వారం క్యాలెండర్ ఖరారు చేశాం. 31 మార్చి 2025నాటికి 4,000 మెగావాట్ల ఉత్పత్తి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం. అందుకు అనుగుణంగా టార్గెట్ పెట్టుకున్నాం. రోడ్లు, రైల్వే, సివిల్ పనులు సైతం పూర్తి చేయాలని నిర్ణయించాం. మొత్తం ఐదు యూనిట్లలో మూడు యూనిట్ల ద్వారా 2,400మెగావాట్లు ఉత్పత్తి ఈ ఏడాది చివరకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మిగిలిన రెండు యూనిట్లు 2025 మార్చికి పూర్తి చేసి 4,000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాం. ప్రాజెక్టు పూర్తయ్యాక ఖర్చు మొత్తం లెక్క కట్టి యూనిట్ ధర ఎంత అవుతుందనేది ఈఆర్సీ నిర్ణయిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రాజెక్టు పూర్తయ్యేసరికి యూనిట్ ధర రూ.6.35లుగా ఉంటుందని అనుకుంటున్నాం. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రజల సంపద, రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంచడానికి, విద్యుత్ అవసరాలు తీర్చడానికి ఓ ఉన్నత కార్యక్రమం. పవర్ ప్లాంట్ భూనిర్వాసితులు గొప్ప త్యాగధనులు. భూసేకరణ పరిహారం చెల్లించడంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. వారి విషయంలో అందరి ఆలోచనలు పరిగణలోకి తీసుకుంటాం" అని చెప్పారు.

# వీధి వ్యాపారులు శుభ్రతను పాటించాలి

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి
- వ్యాపారులకు శిక్షణ తరగతులు
- సర్టిఫికెట్ల అందజేత




నల్గొండ కలెక్టరేట్: నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ ఫుడ్ వండర్స్ ఆఫ్ ఇండియా నాస్తి, నెస్లే సంస్థ వారు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని వీధి ఆహార వ్యాపారస్తులకు బుధవారం నల్గొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆహార నాణ్యత ప్రమాణాలపై సుచి శుభ్రత, ఆహార వీధి వ్యాపారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వీధి వ్యాపారులంతా పరిశుభ్రతను పాటించాలని కోరారు. వీధి వ్యాపారులంతా ఎస్ ఎస్ ఏ ఐ రిజిస్ట్రేషన్ ని తప్పనిసరిగా తెలిపారు. అనంతరం నల్గొండ జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి, యాదాద్రి గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ పాల, నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి, మెప్మా పీడీ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ లతో కలిసి ఆహార ప్రమాణాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి 130 మంది ఆహార వీధి వ్యాపారస్తు లకు ఫుడ్ సేఫ్టీ సూపర్వైజర్ సర్టిఫికెట్ ను అందజేశారు.

# భూపాలపల్లికి రైల్ లైన్ క్లియర్ ఎప్పుడో ?

- కలగానే రామగుండం-మణుగూరు లైన్
- సర్వేలకే పరిమితమైన అధికారులు



భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాకు రైల్ లైన్ క్లియర్ ఎప్పుడో అని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. గత సంవత్సరం భూపాలపల్లికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే శాఖ వెల్లడించింది. కాజీపేట నుంచి భూపాలపల్లికి ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని, ఇందుకు నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి భూపాలపల్లి మీదుగా కొత్తగూడెం జిల్లా మణుగూరు వరకు రైల్వే లైన్ కోసం సర్వే పనులు ప్రారంభించింది. కానీ ఆచరణలో అమలు కాలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

వరంగల్ నుంచి భూపాలపల్లికి రావాలంటే సుమారు 70కి.మీ బస్సులో ప్రయాణించాల్సిందే. రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రయాణం నరకయాతనే. రోజూ వందలాది మంది వరంగల్, హన్మకొండ, హైదరాబాద్‌కు భూపాలపల్లి నుంచి రాకపోకలు సాగిస్తున్నా రు. కాజీపేట నుంచి భూపాలపల్లికి రైల్వే లైన్ లేకపోవటంతో ఇబ్బందు లు తప్పడం లేదు. అంతే కాదు.. బొగ్గు సరఫరాకు సైతం అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ.. కాజీపేట నుంచి భూపాల పల్లికి కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేస్తున్నట్టు గతేడాది కేంద్రం వెల్లడించింది. ఫైనల్ లోకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్) కోసం రూ.1,152 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీని ఆధారంగా కాజీపేట నుంచి హసన్‌పర్తి లైన్ మీదుగా కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వేస్టేషన్ నుంచి రెండు కిలో మీటర్ల దూరంలోని మర్రిపల్లి గ్రామం వద్ద సైడ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. మర్రిపల్లి ట్రాక్ నుంచి చిట్యాల మండలం జడలపేట మీదుగా భూపాలపల్లి వరకు ఈ లైన్ నిర్మించనున్నారు. మొగుళ్లపల్లి, చిట్యాల, భూపాలపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఇది ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో భూసేకరణతో పాటు వాగులపై వంతెనలు, స్టేషన్ల నిర్మాణం తదితర వాటితో పాటు ట్రాక్‌కు మట్టి నమూనాలు సేకరించనున్నారు. ఈ లైన్ నిర్మాణం పూర్తయితే 30 నుంచి 40 నిమిషాల్లో కాజీపేట నుంచి భూపాలపల్లికి చేరుకొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. హన్మకొండ, హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

### రామప్ప, మేడారానికి అనుసంధానం

భూపాలపల్లి మీదుగా నిర్మిస్తున్న రైల్వేను పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు అనుసంధానం అవుతున్నట్టు రైల్వే శాఖ ప్రకటించింది. రామగుండం నుంచి భూపాలపల్లి మీదుగా మణుగూరుకు వెళ్లే లైన్‌తో రామప్పకు కనెక్టివిటీ కానుంది. ఈ మేరకు రైల్వే శాఖ కూడా ప్రకటించింది. దీని కోసం గతంలోనే వెంకటాపూర్‌లో ట్రాక్ నిర్మాణానికి మట్టి నమూనాలు సేకరించారు.

అదే విధంగా కాజీపేట-భూపాలపల్లి లైన్‌తో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను అనుసంధానం చేస్తున్నట్టు రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. రైలు ఆశలు పట్టా లెక్కుతుండటంతో భవిష్యత్తులో మరిన్ని కొత్త మార్గాలు ఏర్పడి భూపాలపల్లి పారిశ్రామిక అభివృద్ధికి, ములుగు పర్యాటక అభివృద్ధికి అడుగులు పడతాయని పలువురు సంతోషించారు. కానీ పనులు ఆలస్యం కావడంతో నిరాశలో ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.. ల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

మంగళవారం రోజున పెగడపల్లి మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ.పి.ని చెక్ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఇన్ పేషంట్ మరియు ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్లను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల పనితీరు ఎలా ఉంది అని అడిగారు.ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. తర్వాత స్టాక్ రిజిస్టర్ ప్రకారం మందులు నిల్వలు ఉన్నాయా లేదా అని చూశారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులందరూ అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమియుద్దీన్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్, వర్సస్ ఆర్ ఆర్ కాంగ్రెస్

**- రాష్ట్రంలో ఉన్న అర్ అర్ కాంగ్రెస్ కు ఏఐసీసీ కి గ్యాప్ ఉంది**
**- పీఏసీ చైర్మన్ విషయంలో సంప్రదాయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేసింది**
**- హైడ్రా ఆరంభ శూరత్వమని ముందే చెప్పాము**
**- బీజేపీశాసనసభాపక్షనేతఏలేటి మహేశ్వర్ రెడ్డి**



హైదరాబాద్ సెప్టెంబర్ 10;రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్, వర్సస్ ఆర్ ఆర్ కాంగ్రెస్ పాలన సాగుతుందని ఏఐసీసీ నిర్ణయానికి విరుద్ధంగా ఆర్.ఆర్ కాంగ్రెస్ నడుచుకుంటున్నట్లుగా అనిపిస్తున్నదని బీజేపీశాసనసభాపక్షనేతఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారంబీజేపీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లడుతూపార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలను అసెంబ్లీ సభ్యత్వానికి అనర్హత వేటు వేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. మరి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?ఇందిరా కాంగ్రెస్ నిర్ణయాలు ఇక్కడున్న అర్ అర్ కాంగ్రెస్ అమలు చేయదా! అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి ఇందిరా కాంగ్రెస్ వర్సెస్ ఆర్.ఆర్ కాంగ్రెస్ అనేలా ఉందన్నారు.రాష్ట్రంలో ఉన్న అర్ అర్ కాంగ్రెస్ కు ఏఐసీసీ కి గ్యాప్ ఉంది.పీఏసీ చైర్మన్ విషయంలో సంప్రదాయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేసిందన్నారు.కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా నడుచుకుంటూ రేవంత్ ప్రభుత్వం మరో తప్పిదానికి పాల్పడింది. ఇతర పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ గా నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పార్టీ మారిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారూ.పద్దుల కమిటీ.. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి పైసా గురించి, తప్పుడు లెక్కల గురించి ప్రశ్నించే పీఏసీ కమిటీ.ఎప్పుడు కూడా ప్రతిపక్షానికి ఇవ్వడం జరుగుతుంది. కాని ఆ ఆనవాయితీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు.. బీఆర్ఎస్ ముగ్గురు పేర్లు పంపినప్పటికీ..తమ ఇష్టానుసారంగా చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు..సీనియర్ నాయకులు విభేదిస్తున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. అందుకే పార్టీలో ఎమ్మెల్యేల చేరికల సమయంలో ఎక్కడా సీనియర్ నాయకులు కనిపించడం లేదు. ప్రజలకిచ్చిన హామీలను వదిలేసి, వరద బాధితులకు సాయం వదిలేసి, కలెన్షన్ల బిజీలో కాంగ్రెస్ నేతలుఆర్ ట్యాక్స్, ఆర్ ఆర్ ట్యాక్స్ , ఆర్ ఆర్ ఆర్ ట్యాక్స్ , బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ ఇలా కలెక్షన్లలోమునిగితేలుతున్నారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా, రైతుబంధు ఇవ్వకుండా కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యారు.ఇప్పటికైనా కోర్టు తీర్పునకు అనుగుణంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు విజ్ఞప్తి చేసారు. హైడ్రా ఆరంభ శూరత్వమని ముందే చెప్పాము కావాలనే హైడ్రా కోరలను ముఖ్యమంత్రి పీకేశారు. కుటుంబ ప్రెషర్స్ , ఓవైసీ కి భయపడే హైడ్రా పై సీఎం వెనక్కి తగ్గారు.హైడ్రా వెనక వందల కోట్లు చేతులు మారుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ ఏ పని చేసినా దాని వెనుక వసూల్స్ ఉంటాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దిన దిన గండంగా మారిన సీఎం పదవిపీసీసీ అధ్యక్ష పదవి సీఎం రేవంత్ చెప్పిన వ్యక్తికి రాలేదు హై కోర్టు తీర్పుపై మంత్రి పొన్నం వ్యాఖ్యలే నిదర్శనం.మంత్రుల కు ముఖ్యమంత్రికి మధ్య గ్యాప్ ఉందన్న విషయం బయటపడిందన్నారు.హైకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు.ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్డు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. హైకోర్టు తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించడం మంచి పరిణామ మన్నారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే దృష్టికి తీసుకెళ్లి తీర్పును గౌరవించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఇచ్చిన తీర్పును, భారత రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని., గతంలో బీఆర్ఎస్.... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఫిరాయింపు లకు పాల్పడినప్పుడు, దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసినవిషయాన్ని ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి గుర్తు చేసారు.రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారి ఇళ్ల ముందు చావు డప్పు కొట్టమన్నారు.ఆయనే ఇప్పుడు ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో అనైతికంగా చేర్చుకుంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం..? అని ప్రశ్నించారు.

# పీసీసీ చీఫ్ గా బీసీని నియమించడం రాష్ట్రంలో సామాజిక మార్పుకు అజెండా...

**- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన బీసీ రాజ్యాధికార సమితి**
**- పీసీసీ చీఫ్ గా బీసీ నియామకంతో తెలంగాణ రాజకీయాల్లో రానున్న మార్పులు**
**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అద్యక్షులు దాసు సురేశ్**

హైదరాబాద్ సెప్టెంబర్ 11;పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి ఆద్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అద్యక్షులు దాసు సురేశ్ మాట్లాడుతూ పీసీసీ చీఫ్ గా బీసీ నియామకంతో తెలంగాణ రాజకీయాల్లో చోటుచేసుకోనున్న పలు మార్పులు చుతుచేసుకోగాలవన్నారు. రాష్ట్రంలో అన్ని కులాల ఎక్సరే అయిన “సమగ్ర కులగణనను” ప్రభుత్వం వెంటనే నిర్వహించాలి.రాష్ట్రంలో బీసీలకు అవకాశాలు మెరుగవ్వాలి.. పదవుల పంపిణీలో ముఖ్యమంత్రి సామాజిక న్యాయాన్ని పాటించాలి..పీసీసీ చీఫ్ గా బీసీని నియమించిన కాంగ్రెస్ అధిష్టానానికి , సహకరించిన సీఎం , రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ లకు దాసు సురేశ్ కృతజ్ఞతల తెలిపారు. గత నాలుగు నెలలుగా ఉత్కంఠను రేపుతున్న పీసీసీ చీఫ్ నియామకం తాము కాంగ్రెస్ అధిష్టానాన్ని అభ్యర్థించిన విధంగా బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు దక్కడం పట్ల దాసు సురేశ్ సంతోషాన్ని వ్యక్తం చేసారు..పీసీసీ చీఫ్ గా బీసీ నాయకుడి నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. పీసీసీ చీఫ్ గా బీసీని నియమించడం రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక మార్పును, కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అయిన సామాజిక న్యాయాన్ని ప్రతిబింభిస్తున్నదని దాసు సురేశ్ తెలిపారు.. ఇదే విషయాన్ని తాము ఇటీవల ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో వ్యక్తిగతంగా పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కు , ప్రత్యేక లేఖ ద్వారా రాహుల్ గాంధీ , అధ్యక్షులు ఖర్గేకు తెలియజేసిన విషయాన్ని మీడియాకు తెలిపారు..పీసీసీ అధ్యక్షులుగా బీసీ నియామకంతో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు ,బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ద్విగుణీకృతమవుతాయన్న ఆశాభావాన్ని దాసు సురేశ్ వ్యక్తం చేశారు .. సీఎం గా ఓసీ , డిప్యూటీ సీఎం గా ఎస్సీ సామాజిక వర్గనేతలు ఉన్న ప్రస్తుత తరుణంలో పీసీసీ చీఫ్ గా బీసీ ని నియమించడం రాష్ట్రంలో సామాజిక సమతుల్యానికి కాంగ్రెస్ పెద్దపీఠ వేసిన విధానం స్పష్టమవుతుందని , ఈ నియామకం రాష్ట్రంలో సమగ్ర కులగణనను త్వరితగతిన నిర్వహించడానికి మార్గం సుగమం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ తులసి శ్రీమాన్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఠా కొండస్వామి , మహిళా కార్యదర్శి ఇప్పని నాగమణి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్ నేత , మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిశోర్ , యూత్ ప్రధాన కార్యదర్శి వరిపల్లి అనిల్ , యూత్ సెక్రెటరీ సాయి గౌడ్ , సలహాదారులు చేర్యాల బుచ్చయ్య , వరంగల్ జిల్లా కన్వీనర్ గాజు యుగేందర్ యాదవ్ , సాంస్కృతిక విభాగం కార్యదర్శి కేతకాల చిరంజీవి , మెహబూబ్ నగర్ కన్వీనర్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మరో రైలు ప్రమాదానికి భారీ కుట్ర..
## ట్రాక్‌పై బరువైన సిమెంట్ దిమ్మెలు

రాజస్థాన్ సెప్టెంబర్ 11: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రైలు పట్టాలపై సిలిండర్ పెట్టి రైలును పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించిన ఘటన మరవక ముందే అలాంటి ఘటనే తాజాగా మరొకటి చోటు చేసుకుంది. రాజస్థాన్ లోని అజ్మీర్ లో రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది.పూలేరా ? అహ్మదాబాద్ రూట్‌లో రైలు ట్రాక్‌పై దుండగులు సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెను ఉంచారు. దీంతో రైలు సిమెంట్ దిమ్మెను ఢీ కొట్టుకుంటూ ముందుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రైలు ఇంజిన్‌తోపాటు కొంత భాగం దెబ్బతిన్నది. ఈ ఘటనపై లోకో పైలట్ ఆర్పీఎఫ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రమాద ప్రాంతంలో విరిగిన సిమెంట్ దిమ్మె భాగాలను గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, రెండు రోజుల క్రితం యూపీలో భివాండి-ప్రయాగ్‌రాజ్ కాళిందీ ఎక్స్‌ప్రెస్‌కు కాన్పూర్‌లో పెను ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. ట్రాక్‌పై ఉంచిన గ్యాస్ సిలిండర్‌ను రైలు ఢీకొంది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రైలును పట్టాలు తప్పించడానికి జరిగిన విద్రోహ చర్యగా దీనిని భావిస్తున్నామని, ఘటనా స్థలిలో ఒక పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి 8.20 గంటలకు రైలు అతివేగంతో వెళ్తుండగా, పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించిన లోకో పైలెట్ ఎమర్జెన్సీ బ్రేకులు ప్రయోగించారు. అయినప్పటికీ రైలు సిలిండర్‌ను ఢీకొనడంతో అది పట్టాలకు దూరంగా ఎగిరిపడింది. ఘటనపై కేసు నమోదైందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీస్ అధికారి చెప్పారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంత నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**జిల్లాలో సుమారు 2,791 గణేష్ విగ్రహాలు మండపాలన్ని జియో ట్యాగ్ పెట్రోలింగ్ తో పోలీసుల నిరంతర పర్యవేక్షణ**

జగిత్యాల: వినాయక నవరాత్రుల,మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు జరిగేలా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.గణేష్ మండపాల అనుమతులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే సూచించిన జిల్లా పోలీసులు అందుకు అనుగుణంగా ప్రతి మండపం యొక్క సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందుబాటులోకి తీసుకువచ్చేలా పరిజ్ఞానాన్ని వాడుతోంది.... జిల్లా వ్యాప్తంగా 2,791 వరకు ఈ సంవత్సరం వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. వీటన్నింటికి ఇప్పటికే జియో ట్యాగ్ చేయటం జరిగిందని ఎస్పీ తెలిపారు. జియో ట్యాగ్ చేసిన మండపాలను క్లిక్ చేస్తే మండపానికి సంబందించిన పూర్తి వివరాలు అందులో కనిపించేలా చర్యలు చేపట్టారు అంతే కాదు ఆ మండపం వద్దకు ఎలా వెళ్లాలి, ఏదైనా జరిగినప్పుడు త్వరగా ఆ ప్రాంతానికి చేరుకోవాలి అనేది సైతం మ్యాప్ తో సహా కనిపించే విధంగా గూగుల్ మ్యాప్ తో యాప్ ను అనుసంధానించారు . ఏ మండపం వద్దనైనా ఘర్షణ జరిగినట్లుగా సమాచారం వస్తే ఆ మండపం అడ్రస్ వెతకావాల్సిన అవసరం లేకుండా జియో ట్యాగింగ్ ద్వారా కేవలం 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకోవడం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర పర్యవేక్షణ

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పెట్రోలింగ్ వాహనాలు,బ్లూ కోట్స్ వాహనాలతో రాత్రి, పగలు గణేష్ మండపాలతో పాటు అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ తెలిపారు. . జిల్లాలో నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రతి మండపం వద్ద విధిగా సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా మండపాల నిర్వాహకులలో అవగాహన కల్పించామని అన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని, గణేష్ నవరాత్రులు, నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం లాంటి సమాచారాన్ని బాధ్యత కలిగిన పౌరులుగా పోలీసులకు తెలియపర్చాలని ఎస్పీ కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

కోరుట్ల: షెడ్యూల్డ్ కులాల జనాభా దామాషా ప్రకారం ఎ,బి,సి,డి వర్గీకరణ కావాలనే న్యాయ పోరాటం సుప్రీం కోర్టు తీర్పుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు.

బుధవారం జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ వర్గీకరణ అంటే కేవలం మాల మాదిగల పంచాయతీ కాదని 59 కులాల న్యాయబద్దమైన పోరాటమని ఎస్సీ వర్గీకరణ వల్ల జనాభా దామాషా ప్రకారం ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని ఆగష్టు 1 వ తేదీన ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ లకు అలాగే ఇవ్వబోయే నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పేట భాస్కర్ కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుంటదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగ విద్యార్థులు ,నిరుద్యోగులు ఎంతో ఆశ పెట్టుకొని వేచి చూస్తున్నారని , వారికి తగిన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు ఉండాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం, సురుగు శ్రీను (జగన్) జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్,శనిగారపు రాజేష్, కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు తెడ్డు గంగారాం మండల నాయకులు పాలేపు సంజీవ్, పానుగంటి ప్రశాంత్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**
**మల్యాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల: పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.. మల్యాల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జగిత్యాల ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపా యాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని విద్యార్థులతొ పాటు క్లాస్ రూమ్ లో కూర్చుని టీచర్ బోధనను అలాగే విద్యార్థులు మన్నన చేసుకునే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. అనంతరం రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాఠశాల ఆవరణ, చుట్టూ ప్రసారాలను పరిశీ లించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పోలింగ్ సెంటర్ గా ఏర్పాటు చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ మధు సుధన్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, తహసీల్దార్, ఎంపిడిఓ, విద్యాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి ట్రాఫిక్ మళ్లింపు

హైదరాబాద్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు.. ముంబై తర్వాత అత్యంత ఘనంగా గణేషుడికి నవరాత్రులు పూజలు జరిపి.. వినాయకచవితిని గ్రాండ్ సెలబ్రేట్ చేసుకుంటారు హైదరాబాదీలు. వీధి వీధికొక గణేష్ మంటపాన్ని ఏర్పాటు చేసి.. వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి.. 9 రోజులపాటు మాంసాహారం, మద్యం ముట్టకుండా ఎంతో కన్నులపండువగా పూజలు నిర్వహిస్తారు. తెల్లవారుజామునుంచే గణేషుడి ప్రత్యేక పాటలతో హోరెత్తిస్తారు. ఇక నిమజ్జనం రోజైతే చెప్పనక్కర్లేదు. నగరమంతా తీన్ మార్ డప్పులు, స్టెప్పులతో మారుమోగిపోతుంది. అన్నింటికంటే ఆఖరున ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జనం చేస్తారు. నగరం నలుమూలల్లో ఉన్న గణేష్ మంటపాల నుంచి వినాయక విగ్రహాలను ట్యాంక్ బండ్ లోనే నిమజ్జనం చేస్తారు.3, 5, 7, 9 రోజులలో వినాయకుడిని గంగమ్మతల్లిలో నిమజ్జనం చేస్తారు. గణేష్ నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు నేటి నుంచి కొన్ని మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ ను డైవర్ట్ చేశారు. వాహనదారులు ఈ విషయాలను తెలుసుకుని సహకరించాలని కోరారు.సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకూ నెక్లెస్ రోడ్ పీవీఎన్ మార్గ్ లో నిమజ్జనాలు జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ను డైవర్ట్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి అర్ధరాత్రి వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

1.కర్బల మైదానం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను సైలింగ్ క్లబ్ మీదుగా కవాడిగూడ క్రాస్ రోడ్స్ వైపు మళ్లించారు.లిబర్టీ లేదా ఖైరతాబాద్ వైపు వెళ్లే వాహనదారులు కవాడిగూడ క్రాస్ రోడ్స్, డీబీఆర్ మిల్స్, వార్త లైన్, స్విమ్మింగ్ పూల్, బండ్ల మైసమ్మ, ధర్నా చౌక్, ఇందిరాపార్క్ క్రాస్ రోడ్స్, ఆర్కే మ్యాథ్, కట్ట మైసమ్మ జంక్షన్, అంబేద్కర్ స్టాచ్యూ, తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఇక్బాల్ మినార్ వైపుగా వెళ్లాలని సూచించారు. అలాగే ట్యాంక్ బండ్ నుంచి పంజాగుట్టవైపు వెళ్లే వాహనాలను రాణిగంజ్, మినిస్టర్ రోడ్, బేగంపేట్ మీదుగా పంజాగుట్ట వైపు మళ్లించారు.

2. పంజాగుట్ట, రాజ్ భవన్ ల మీదుగా ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్ (నెక్లెస్ రోడ్) వైపు సాధారణ వాహనాల రాకపోకలను ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ పై నుంచి అనుమతించడం లేదు. ఆ వాహనాలను సదన్ కాలేజీ, లక్డీ కా పూల్ మీదుగా మళ్లించారు.

3. అంబేద్కర్ స్టాచ్యూ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఇక్బాల్ మినార్ వైపు మళ్లించారు.

4. ఇక్బాల్ మినార్ నుంచి ట్యాంక్ బండ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సిన వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్టమైసమ్మ ఆలయం, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ క్రాస్ రోడ్స్ మీదుగా మళ్లించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

5. కట్టమైసమ్మ తల్లి ఆలయం నుంచి దోభీఘాట్ రూట్ లో వాహనాలను అనుమతించడం లేదు. ఆ మార్గంలో వెళ్లేవారు చిల్డ్రన్స్ పార్క్ మీదుగా డీబీఆర్ మిల్స్, కవాడీగూడ క్రాస్ రోడ్ మీదుగా మళ్లించారు.

6. ముషీరాబాద్ నుంచి సైలింగ్ క్లబ్ వైపు వెళ్లే వాహనాలను కవాడిగూడ క్రాస్ రోడ్స్ మీదుగా డీబీఆర్ మిల్స్ వైపు మళ్లించారు.

7. మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డులో వెళ్లే వాహనదారులు నల్లగుట్ట బ్రిడ్జి మీదుగా కర్బల వైపు వెళ్లాలని సూచించారు.

8. బుద్ధభవన్ నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వెళ్లే వాహనాదారులను నల్లగుట్ట బ్రిడ్జి మీదుగా మినిస్టర్ రోడ్డు వైపు మళ్లించినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనాల్లో వాహనదారులు తమకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. ఎవరికైనా సందేహాలున్నా, ఎమర్జెనీ ఉన్నా 9010203626 నంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

ఖమ్మం: తుఫాను మున్నేరు వరదల వలన నష్టపోయిన బాధితులని, రైతులని వెంటనే ఆదుకోవాలని ఖమ్మం కలెక్టరేట్ వద్ద వద్ద సి పి ఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసి ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత పది రోజుల నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తుఫాను వలన విస్తారంగా భారీ వర్షాలు కురవడంతో వరదల మూలంగా మున్నేరు వరద ప్రవాహంతో ఖమ్మం నగరం అతలాకుతలం అయిందన్నారు. ఖమ్మం నగరంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, బొక్కలగడ్డ, సారధినగర్, మోతీనగర్, జలగంనగర్, ప్రకాష్ నగర్, దానవాయిగూడెం, రామన్నపేట, ధంసలాపురం, కవిరాజునగర్ తదితర ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరి కొన్ని ఇండ్లు కొట్టుకుపోయయి. ఇండ్లలో విలువైన సామాన్లు, బట్టలు కొట్టుకుపోయయి.జిల్లాలో ఇప్పటికే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయ పంటలు వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటలు దెబ్బతిన్నాయి. పశువులు, మేకలు, కోళ్లు, చేపలు సైతం కొట్టుకొని పోయి చనిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రాణ, ఆస్తి, పంట నష్టాల బాధితులను వెంటనే సమగ్రమైన సర్వేలు నిర్వహించి ఆదుకోవాలని కోరారు.తుపాను వరదలలో కొట్టుకొని పోయి చనిపోయిన వారికి 25 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలనీ డిమాండ్ చేశారు.ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో నష్టపోయిన ప్రజలకు ఆస్తినష్టం అంచనావేసి పరిహారం అందించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పెసరతోపాటు దెబ్బతిన్న అన్ని పంటలకు సర్వే చేసి నష్టపరిహారం అందించాలన్నారు. ఆహార పంటలకు 25000, వాణిజ్య పంటలకు 50,000 నష్టపరిహారం తోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా ఖమ్మం నగరంలో ఇండ్లు కోల్పోయిన వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేసి కట్టించాలనీ కోరారు.జిల్లా వ్యాప్తంగా పశువులు,మేకలు, కోళ్లు, చేపలు తదితర చనిపోయిన జంతు నష్టాలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలనీ డిమాండ్ చేశారు. అనంతరం వినతులతో కూడినపత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందించారు.

# తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్లు సమస్యలు పరిష్కరించాలి

## మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

జగిత్యాల: తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు..మంగళవారంటోకెన్ సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బతుకమ్మ ఆడుకుంటూ నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ఎన్నేళ్ల నుంచి నిరసన, ధర్నాలు, దీక్షలు చేపట్టినప్పటికీ గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తుందని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన మధ్యాహ్న భోజన కార్మికులకురూపాయలు 10 వేలు వేతనము చెల్లించే విధంగా జీవో తీసి వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. కోడిగ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోవడం లేదని మెను చార్జీలు రూ. 25 లకు పెంచాలని అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్, వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చేయాలని కోరారు. వంట, కోడిగ్రుడ్లు, రాగి జావ, అల్పాహారము 5 నెలల నుండి పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటియు నాయకులు సుతారి రాములు, ఎండి ముక్రం, హనుమంతు, వెన్న మహేష్, దేవదాస్, కిరణ్ కుమార్,సరస్వతి శారద, లక్ష్మి, జమున, పాల్గొన్నారు

# వినాయక మండపాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

పెద్దపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, అన్ని మతాల ప్రజలు ఐక్యతతో సామరస్యంగా పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, సూచించారు. పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సోమవారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుం డం పోలీస్ కమిషనర్ పరిధిలో హోంగార్డ్ స్థాయి అధికారులు నుండి ఉన్నత అధికారుల వరకు వినాయక చవితి రోజు నుండి వినాయక నిమజ్జనం శోభయాత్ర రోజు చివరి విగ్రహం నిమజ్జనం చేసి అందరూ క్షేమంగా ఇంటికి వెళ్లే వరకు రాత్రి పగలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలంద రూ అన్ని మతాలవారు సామరస్యంగా ఉండి ఒకరి మతాన్ని ఒకరు గౌరవించు కుంటూ ఐక్యతతో ఉంటూ అందరు కలిసి ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సి న నిబంధనలు, ఆంక్షలు పాటించాలని,



ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ చేతన, ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ఐ లక్ష్మణ్ రావు ఉన్నారు.

# భూసేకరణ అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-అంతర్గాం, రామగిరి మండలాల్లోని భూసేకరణ సమస్యల క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

మంథని: భూ సేకరణ పై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సింగరేణి, ఎన్టిపిసి భూ సేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో ఎన్టిపిసి సంస్థ యాష్ పౌండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సేకరణ పై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని, అభ్యంతరాల పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో సింగరేణి భూసేకరణ సంస్థ సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు.

సింగరేణి కోసం ఆర్జి1 లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269 ఎకరాల ప్రభుత్వ సింగరేణికు లిజ్ ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తుల మేరకు



ఎంజాయ్మెంట్ సర్వేను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వే క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా నిర్వహించి వాటి ఫలితాలు నోటీసు బోర్డుపై అతికించాలని, దానిపై కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మందని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, అంతర్గం తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్... హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ కు అనుమతి ఇవ్వండి..

**– రైల్వే మంత్రికికేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ**

హైదరాబాద్: కరీంనగర్ హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక డీపీఆర్, సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులోఈ అంశం పెండింగ్లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు.కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్ వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైల్వే మంత్రికి బండి సంజయ్ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు.ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలన మెరుగు పర్చాలని, పార్కింగ్ ను విస్తరించాలని, సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ&ఋప్తి చేశారు.

# డీఎస్సీ కీలో తప్పులు

హైదరాబాద్: డీఎస్సీ పరీక్షల ఆన్సర్ కీపై రగడ ఇంకా చల్లారలేదు. ఇప్పటికే పరీక్షలో పలు ప్రశ్నలు పునరావృతం కాగా, ఇటీవలే విడుదలైన ప్రాథమిక ఆన్సర్ 'కీ'లో లెక్కలేనన్ని తప్పులు దొర్లాయి. దీంతో అభ్యర్థులు ఏకంగా 28 వేలకుపైగా అభ్యంతరాలు తెలిపారు. వీటిని పరిశీలించిన తర్వాత తాజాగా పాఠశాల విద్యాశాఖ తుది ఆన్సర్ కీ విడుదల చేసింది కూడా. అయితే డీఎస్సీ ఫైనల్ 'కీ'లోనూ తప్పులు వచ్చాయంటున్నారు పలువురు డీఎస్సీ అభ్యర్థులు. కొన్ని ప్రశ్నలకు తప్పుడు సమాధానాలు ఇచ్చారని, కొన్ని ప్రశ్నలకైతే ఇచ్చిన ఆప్షన్లలో అసలు సమాధానాలే లేవని అభ్యర్థులు మండిపడుతున్నారు. సోమవారం 100 మందికి పైగా అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్కు వచ్చి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా జూలై 22, 23న జరిగిన ఎస్జీటీ ఫైనల్ 'కీ' పై అత్యధికంగా అభ్యంతరాలు వెలిబుచ్చారు. ఆ తప్పులన్నీ సవరించి, మార్కులు కలపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారుఅభ్యర్థుల అభ్యంతరాల నేపథ్యంలో డీఎస్సీ ఫలితాలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. వంద మందికి పైగా అభ్యర్థులు ఫైనల్ కీపై అభ్యంతరాలు వ్యక్తంచేయగా, వాటిని పరిశీలించి మరోసారి సబ్జెక్టు నిపుణుల కమిటీకి ఆధారాలు పంపిస్తామని పాఠశాల విద్యాశాఖలోని ఓ ఉన్నతాధికారి హామీ ఇచ్చారు. తప్పులు నిజంగానే దొర్లాయని నిపుణుల కమిటీ గుర్తిస్తే మళ్లీ రివైజ్డ్ 'కీ'ని విడుదల చేయాల్సి ఉంటుంది. ఇదంతా పూర్తైతేగానీ డీఎస్సీ ఫలితాలు వస్తాయి. అనంతరం డీఎస్సీలో వచ్చిన మారులు, టెట్ మారులను కలిపి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ను విడుదల చేస్తారు. ఆ తర్వాత 1:3 నిష్పత్తిలో మెరిట్ లిస్టు ప్రకటించి, వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన జరుపుతారు. తుది 'కీ' లోనూ తప్పులు దొర్లితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యం అవుతుంది. తెలుగు, సోషల్ స్టడీస్, ఎస్జీటీ పరీక్షల్లో ఈ తప్పులు ఎక్కువగా దొర్లాయి.తప్పుడు సమాధానాలు ఇచ్చిన ప్రశ్నలన్నింటినీ జాబితా చేసి, వాటికి సరైన సమాధానాలు ఏమిటో కూడా చేర్చి, ఆ వివరాలను డీఎస్సీ అభ్యర్థులు అధికారులకు అందించారు. వీటన్నింటికీ మార్కులు కలపాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

# పోలీసు సిబ్బంది అవగాహనపై కమిషనర్ సమీక్ష



సిద్దిపేట: షీటీమ్ భరోసా సెంటర్ సిబ్బందికి..నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, సమీక్ష నిర్వహించారు.పిల్లల మహిళల రక్షణకు పెద్దపీట వేయాలిహాట్స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి.హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి నాయక మండపాలపై ఉదయం సాయంత్రం ప్రత్యేక నిఘా నిఘా పెట్టి ఇవిటిజింగ్ జరగకుండా చూడాలి.మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీటీమ్, భరోసా, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ ఎస్ఓపి ప్రకారం విధులు నిర్వహించాలి, మహిళలకు, ఆడపిల్లలకు షీ టీం రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

**– కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**– గతంలో ఒక లెక్కా, ఇప్పుడు నుంచి మరో లెక్క అధికారులకు హెచ్చరిక**

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

కొందరు అధికారులు గత ప్రభుత్వ మైకంలోనే ఉన్నారనీ, వాటినుండి బయటపడాలని, గతం ఒక లెక్కా, ఇప్పటి నుంచి మరో లెక్క అని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులందరం నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ ( దిశా కమిటీ ) చైర్ పర్సన్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటనరీ హాల్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ ( దిశా కమిటీ ) సమావేశం జరిగింది.దిశా కమిటీ కన్వీనర్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భారత ప్రభుత్వ గ్రామీనాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు నంద్యాల జిల్లాలో సక్రమంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా సంబంధిత అధికారులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు, జరుగుతున్న పనుల పురోగతి, ఎక్కడైనా ఆలస్యంకు గల కారణాలు ఎంపీ శబరికి నివేదిక రూపంలో అందజేసి కేంద్రం ద్వారా పెండింగ్ నిధులు రాబట్టేందుకు, కొత్త పథకాల మంజూరుకు సంహకరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఎంపీపీలు ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దృష్టికి తెచ్చారు. వీటిని పరిష్కరించి, అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూస్తామన్నారు.జిల్లా కేంద్రం నంద్యాలలోనే కేంద్రీయ విద్యాలయం, నవోదయ స్కూల్ మంజూరుకు కృషి చేస్తానని ఎంపీ శబరి చెప్పారు. గత వైసీపీ పాలనలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఒక విద్యాశాఖ నుంచే పనులు సకాలంలో పూర్తి చేయనందున 700 కోట్ల రూపాయలు వెనక్కు వెళ్ళాయని, ఆ తప్పు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖలు సకాలంలో పనులు పూర్తి చేసి ఎక్కువ నిధులు రాబట్టేందుకు అధికారులు పనిచేయాలని ఎంపీ శబరి కోరారు.53 శాఖల అధికారుల నివేదికలపై దిశా కమిటీ సమావేశంలో శాఖల వారిగా సమీక్షించారు. గత తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చూడాలనీ, సమన్వయంతో జిల్లా ప్రగతికి కృషి చేద్దాం అన్నారు. ఈ దిశా సమావేశంలో కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి. జిల్లా పరిషత్ సి ఈ ఓ నాసరారెడ్డి, డిప్యూటీ సి ఈ ఓ వెంకట సుబ్బారెడ్డి, అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగులకు చల్లటి కబురు

ముంబై: దేశంలోని వేలాది మంది కేన్సర్ రోగులకు చల్లటి కబురు అందింది. కేన్సర్ రోగులు వినియోగించే ఔషధాల ఖర్చు ఇకపై తగ్గనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 54వ జీఎస్టీ మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే, చాలా కాలంగా దేశవ్యాప్తంగా చర్చల్లో ఉన్న కొన్ని అంశాలను వాయిదా వేయాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. క్యాన్సర్ మందుల విషయంలో జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది. క్యాన్సర్ మందులపై ప్రస్తుతం వసూలు చేస్తున్న జీఎస్టీని (వస్తు ఒ సేవల పన్ను) 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది. దీంతో కేన్సర్ మందుల రేట్లు తగ్గి రోగుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. అంతేకాదు.. నమ్కీన్, మతపరమైన యాత్రలకు హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవడంపైనా పన్నును తగ్గించింది. నమ్కీన్ (మిక్చర్) మీద ఇకపై 18 శాతానికి బదులు 12 శాతం పన్ను విధిస్తారు, దీనివల్ల ఆ చిరుతిండి రేట్లు కొంతమేర తగ్గుతాయి. మతపరమైన యాత్రలకు హెలికాప్టర్ .వినియోగిస్తే, ఆ బిల్లుపై వసూలు చేసే జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తూ మండలి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తర భారతదేశంలోని కొండ ప్రాంతాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారిని, ముఖ్యంగా కేదార్నాథ్, బద్రీనాథ్, వైష్ణోదేవి యాత్రికులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. హెలికాప్టర్లో సీట్ల షేరింగ్ ప్రాతిపదికన వెళ్లేవారికి 5 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. చార్టర్ హెలికాప్టర్ తరహాలో ప్రత్యేకంగా ఒక హెలికాప్టర్ అద్దెకు తీసుకుని వెళ్తే మాత్రం 18 శాతం జీఎస్టీ కట్టాలి.జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియం మీద జీఎస్టీని తగ్గించే అంశం వాయిదా పడింది. ఈ ఏడాది నవంబర్లో జరిగే భేటీలో దీనిపై నిర్ణయం తీసుకోవాలని మండలి నిర్ణయించింది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను తగ్గిస్తారని దేశవ్యాప్తంగా భారీగా చర్చ నడిచింది. అయితే, పన్ను తగ్గింపు నిర్ణయాన్ని వచ్చే సమావేశం వరకు వాయిదా వేసిన కౌన్సిల్, ఈ అంశాన్ని మరింత లోతుగా పరిశీలించి రిపోర్ట్ చేసేందుకు మంత్రుల కమిటీని (ఉనీఓ) ఏర్పాటు చేసింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఉనీఓ ఏర్పాటైంది. ఈ కమిటీ, తన నివేదికను అక్టోబర్ నెలాఖరు నాటికి కౌన్సిల్కు సమర్పిస్తుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను తగ్గించేందుకు జీఎస్టీ కౌన్సిల్లోని మెజార్టీ మెంబర్లు మొగ్గు చూపినట్లు సమాచారం. ప్రస్తుతం లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు.జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించారు.

ఆన్లైన్ గేమింగ్, క్యాసినో, గుర్రపు పందాలపై జీఎస్టీ విధించి 6 నెలల తర్వాత ఇచ్చిన నివేదికపై చర్చించామని చెప్పారు. కేవలం ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఆదాయం 412 శాతం పెరిగి రూ.6,909 కోట్లకు చేరుకుందని చెప్పారు. గతంలో ఇది రూ.1,349 కోట్లుగా ఉంది. 2023 అక్టోబరు 01 నుంచి, ఆన్లైన్ గేమింగ్పై 28% పన్ను విధించారు.ఆఉఅం గుర్తింపు ఉన్న విమాన పైలెట్ శిక్షణ సంస్థలు అందించే కోర్సులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు.

# రాజకీయాల్లోకి అల్ఫోర్స్ సంస్థల అధినేత

జగిత్యాల : జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. అయన మాట్లాడుతూ చిన్నగా మొదలైన నాప్రస్థానం 34 ఏళ్లుగా సక్సెస్ ఫుల్ గా కొనసాగుతుంది. రాజకీయలకు అతీతంగా విద్యా వ్యవస్థ ను నడుపుతున్నాం. ఉత్తర తెలంగాణ కు గర్వ కారణంగా ఇవాళ ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు ఉన్నాయి. కేజీ నుండి పీజీ వరకు నాకు పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. విద్యార్థులపేరెంట్స్, శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్ట భద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేయాలనే ఆలోచన ఉందని వెల్లడించారు.శాసన మండలిలో నా వాయిస్ వినిపిస్తా..ఏ పార్టీకి సంబంధం లేకుండా ఎన్రోల్ మెంట్ స్టార్ట్ చేసాము. ఇప్పటికే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న. ఏ పార్టీ తో ప్రస్తుతం సంబంధం లేకుండా ఉన్నాను. అవసరం అయితే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేయాలనీ అనుకుంటున్నానని అన్నారు. మూడు తరాల జనరేషన్ తో సత్సంబంధాలు కలిగి ఉన్నాను. అందరికి ఉపయోగ పడే కార్యక్రమా లు చేపడుతూ రాజకీయ వేత్తగా రావాలని అనుకుంటున్నా. రాజకీయం లోకి వచ్చినా కూడా విద్యా వ్యవస్థను వదిలేది లేదు. భవిష్యత్ లో ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగిస్తాం.రెండు రంగాల్లో డ్యూయల్ రోల్ పోషిస్తూ సక్సెస్ అవుతా. మీ అందరి ఆశీస్సులు కావాలని అన్నారు.

# ఏ క్షణం కూలుతుందో... భయం..భయం..

మెదక్: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. పురాతన భవనం కావడంతో పై కప్పు (స్లాబ్) బీటలు వారి వర్షపు నీరు క్లాస్ రూంలో నుండి బయటకు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు తరగతి గదులు ఎక్కడ కూలిపోతాయోనని భయంభయంగా, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పాఠశాలకు వస్తున్నారు. అంతే కాకుండా విద్యార్థులు తరగతి గదుల తడి గోడలను తాకినప్పుడు విద్యుత్ షాక్ కు గురవుతున్నారు. ఈ కారణంగా ఉపాధ్యాయులు పాఠశాల భవనం బయట చెట్ల కింద పిల్లలను కూర్చోబెట్టి పాఠాలు చెప్పే పరిస్థితి ఏర్పడింది.

గత సోమవారం వర్షం వలన రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇవ్వటంతో, మంగళవారం స్కూల్ కు తిరిగి వచ్చిన విద్యార్థులకు క్లాస్ రూమ్ లన్ని నీటి తో నిండి దర్శనమిచ్చాయి. ఇదే విషయాన్ని, హెడ్ మాస్టర్ విట్టల్ డీఈఓ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్ళటంతో, ఆ స్కూల్ కి మరొక రోజు సెలవు ప్రకటించారు. ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 145 మంది విద్యార్థులు ఉండగా 11 మంది ఉపాధ్యాయులతో సహా 13 మంది సిబ్బంది ఉన్నారు. కాగా 2024 లో పదవతరగతి బోర్డు పరీక్షలలో ఈ పాఠశాల 100 శాతం ఫలితాలను సాధించింది. అయినా పాఠశాల గదులన్నీ శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలో చేరడానికి ఎక్కువ మంది విద్యార్థులు ముందుకు రావడం లేదు. ఈ పాఠశాల భవనం నిర్మించి 70 సంవత్సరాలు గడిచిపోవడంతో ఈ పరిస్థితి ఎదురైనట్లు గ్రామస్థులు వాపోతున్నారు. మొదట ఈ పాఠశాల భవనాన్ని 1952 లో నిర్మించారు. మిగతా ఐదు క్లాస్ రూమ్స్ ని కూడా 40 సంవత్సరాల క్రితమే నిర్మించారు. నూతన భవనం నిర్మించే వరకు పాఠశాలను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ పాఠశాల భవనం ఎప్పుడైనా కూలిపోయి తమ పిల్లల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తల్లితండ్రులు భయాందోళన చెందుతున్నారు. వర్షాలు పడ్డ ప్రతిసారి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పురాతన భవనం కావడంతో స్లాబ్ పెచ్చులూడి క్లాస్ రూంలో పడుతున్నాయి. అందుకే విద్యార్థులను ఆరుబయట కూర్చేబెట్టి పాఠాలు బోధిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పుల్కల్ మండలం, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కు చెందినది కావటంతో, హెడ్ మాస్టర్ విట్టల్ సింగూరు నుండి నీటిని విడుదల చేయటానికి వచ్చిన మంత్రిని కలిసి స్కూల్ పరిస్థితి ని తెలుపుతూ ఒక వినతి పత్రం ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి ప్రకటన రాలేదు, ప్రతి రోజు జిల్లాలో వర్షాలు రావటంతో, పిల్లను ఆరు బయట కూర్చొని చదువు చెప్పక పరిస్థితి ఇక్కడ ఉపాధ్యాయులది.

# డీల్ సెట్... బెంగళూరు అన్నకు.. హైదరాబాద్ చెల్లెలకి

హైదరాబాద్: వైసీపీ అధినేత జగన్ వర్సెస్ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ షర్మిల మధ్య రాజకీయ దుమారం ఓ రేంజ్‌లో సాగుతు న్న విషయం తెలిసిందే. ఇది ఇటీవల ఎన్నికల్లో జగన్ ఓటమి వరకు దారి తీసింది. తీవ్రస్థాయిలో షర్మిల జగన్‌పై యాంటీ ప్రచారం చేశారు. ఇక, ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా.. రాష్ట్రంలో ఏం జరిగినా దాని ని జగన్ పాలనకు అంటగట్టి విమర్శలు గుప్పించారు. అయితే.. ఈ విమర్శలకు, టార్గెట్‌కు కారణం.. వారసత్వపు ఆస్తుల పంపకాల్లో వచ్చిన తేడాలే కారణమన్నది రాజకీయ వర్గాల విశ్లేషణ. ఈ విషయంలో జగన్, షర్మిలల మాతృమూర్తి కూడా.. ఏమీ చేయలేక పోయారన్న వాదన ఉంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ ను తమకు ఇచ్చేయాలన్నది షర్మిల డిమాండ్ చేస్తున్నారని ఏడాది కాలంగా చర్చనడుస్తోంది. ఈ విషయంలో జగన్ పంతానికి పోయారని.. దానిని ఇచ్చేది లేదని తేల్చి చెప్పారని కూడా కొన్నాళ్లు విశ్లేషణలు వచ్చాయి. అయితే.. ఇప్పుడు లోటస్‌పాండ్ షర్మిల వశం అయినట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం. షర్మిల తనపై దూకుడు తగ్గిస్తేనే తప్ప.. రాజకీయంగా తాను పుంజుకునే పరిస్థితి లేదనిజగన్ భావించార ని వైసీపీకి చెందిన అత్యంత విశ్వసనీయ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. ప్రత్యర్థులతో పోరాటం చేయొచ్చు కానీ.. సొంత వారే పగవారై.. సూటి పోటి మాటలతో విమర్శలు గుప్పిస్తే.. ఎలా అన్నది జగన్ మాటగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే కర్ణాటకకు చెందిన ఓ సీనియర్ రాజకీయ నేత, వైఎస్ కుటుంబంతో అతి దగ్గర సంబంధాలు ఉన్న వ్యక్తి ద్వారా.. మంత్రాంగం జరిగినట్టు తెలుస్తోంది. దీంతో లోటస్ పాండ్‌ను జగన్ వదులుకున్నారన్నది తాజాగా తెలిసిన విషయం. ఈ పరిణామాలతోనే షర్మిల.. తగ్గుతున్నారని.. అన్నను టార్గెట్ చేసే విషయంలో ఆచితూచి వ్యవహరించే అవకాశం ఉందని అంటున్నారు. అయితే.. దీనిలో ఎంత నిజం ఉందనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే.. మూడు రోజుల కిందట కూడా.. జగన్‌ను షర్మిల దుయ్యబట్టారు. ప్రాజెక్టులను సరిగా నిర్వహించ నందుకే.. బుడమేరు పొంగి.. ఊళ్లకు ఊళ్లు నీట మునిగాయని ఆమె వ్యాఖ్యానించారు.

# 60 ప్లస్ తో నిర్మాణాలు ఫోర్త్ సిటీలో ప్లానింగ్

హైదరాబాద్: తెలంగాణ రాజధాని హైదరాబాద్. గడిచిన పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు అనేక అభివృద్ధి పనులు చేపట్టాయి. తెలంగాణ విభజన తర్వాత మరింత అభివృద్ధి చెందింది. తాజాగా కాంగ్రెస్ కూడా ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్.. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ కాబోతోంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆక్రమణలను తొలగించడంతోపాటు నగరాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. నలుదిశలా అభివృద్ధి జరిగేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారు. దీంతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతున్నాయి. జిల్లాలో ఉపాధి లేనివారు హైదరాబాద్‌కు వచ్చి ఉపాధి పొందుతున్నారు. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా కార్మికులు వచ్చి హైదరాబాద్‌లో పనులు చేస్తున్నారు. వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో హైదరాబాద్‌లో నివాసాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో నిర్మాణరంగం వేగంగా విస్తరిస్తోంది. సామాన్యుల నుంచి సంపన్నుల వరకు అందరినీ దృష్టిలో పెట్టుకుని బిల్డర్స్ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో హైదరాబాద్ ఇపుపడు ఆకాశ హర్మ్యాలకు నిలయంగా మారుతోంది. హైదరాబాద్‌లో అత్యంత లగ్జరీ నివాస ప్రాంతంగా మారుతున్న కోకాపేటలో హైరైజ్ అపార్టుమెంట్లు పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో అతి ఎత్తయిన అపార్టుమెంట్ గా నిర్మాణం అవుతోంది ఎస్ఏఎస్ క్రౌన్ కోకాపేట గోల్డెన్ మైల్ రోడ్‌లో నిర్మాణం అవుతున్న ఈ అపార్టుమెంట్ లగ్జరీకి మరో పేరుగా నిలుస్తోంది. నాలుగున్నర ఎకరాల్లో ఐదు టవర్లు నిర్మిస్తున్నారు. మొత్తం అరవై అంతస్తుల నిర్మాణం. ఐదు టవర్లు అరవై అంతస్తులు అయినప్పటికీ .. యూనిట్స్ చాలా తక్కువ. ఎందుకంటే ఇవి అత్యంత స్పేసియస్ అపార్టుమెంట్లు. కనీసం ఓ ఆపార్టుమెంట్ 6,565 స్క్వేర్ ఫీట్స్ ఉంటుంది. అంటే సాధారణ టూ బెడ్ రూం అపార్టుమెంట్లు వెయ్యి ఎస్‌ఎఫ్టీ అయితే.. ఏడు అపార్టుమెంట్లు కలిస్తే ఒకటన్నమాట. అతి పెద్దది 8,811 ఎస్‌ఎఫ్‌టీ ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ఆర్కిటెక్చరల్ డిజైన్లతో ఎస్ఏఎస్ క్రౌన్ నిర్మాణం పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే అత్యధిక ఫ్లాట్లు బుక్ అయినట్లుగా తెలుస్తోంది. కోకాపేట వైపు నుంచి ఔటర్ రింగ్ రోడ్ వైపు వెళ్తూంటే.. ఈ అరవై అంతస్తుల నిర్మాణం కనిపిస్తుంది. 50 అంతస్తుల పైన నివాసం ఉంటే హైదరాబాద్ మొత్తం కనిపిస్తుంది. ఈ అపార్టుమెంట్ కాంప్లెక్స్ ప్రారంభించి బుకింగ్స్ ప్రారంభించినప్పుడు ఐదు నుంచి ఏడు కోట్ల వరకూ ఒక్కో ఫ్లాట్‌ను బుక్ చేసుకున్నారు. ఇప్పుడు అది ఎనిమిది నుంచి పది కోట్లకు చేరిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

**పలు సూచనలు చేసిన రేవంత్**

హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శషాంక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ ఉ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్ గా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు. వీటితో పాటు పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని అన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు

# యాచకుడి హత్య పోలీసులపై విమర్శలు

మెదక్: మెదక్ జిల్లాలో యాచకుడి హత్య కేసులో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీసీ ఫుటేజ్ లో ఆధారాలు ఉన్నా ఘటన జరిగిన నాలుగు రోజులకు కేసు నమోదు చేసారు. చివరకు నిందితులను రిమాండ్ కి తరలించారు. రాజకీయ ఒత్తిళ్లతోనే విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తపడ్డారని పోలీసులపై ఆరోపణలు వస్తున్నాయి. సోమవారం విషయం బయటికి రావడంతో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. ఈ నెల 4న శివంపేట (మం) గోమారం బస్టాండ్ వద్దకి వెళ్లిన మణికంఠ, తిరుపతి రెడ్డి అనే యువకులు, యచకుడు హింది మాట్లాడంతో మద్యం మత్తులో దొంగ అనుకుని చితకబాదారు. ఆ తర్వాత బైక్ వెనుక ఈడ్చుకెళ్లి పైకెత్తి పడేయడంతో యాచకుడు మృతి చెందాడు. చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత మణికంఠ, తిరుపతి రెడ్డిలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. గ్రామస్తులు ఉదయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేసి 6న పోలీసులు అంత్యక్రియలు చేసారు.

# ఇళ్లకు 17, 500 పంటలకు 10 వేలు.. సర్కార్ వారి సాయం

హైదరాబాద్: తెలంగాణలో పది రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంది. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. రోడ్లు, రైలు మార్గాలు, వంతెనలు కొట్టుకుపోయాయి. పెద్ద ఎత్తున పంటలు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే వరద ప్రభావిత జిల్లాల్లో పర్యటించారు. వరద బాధితుల కష్టాలను ఆయన డైరెక్టుగా చూశారు. దాంతో ప్రజలకు ఆర్థిక సాయం చెయ్యాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సీఎం పర్యటనకు ముందు ప్రభుత్వం వరద బాదిత కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. దీనిపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. వరదలతో సర్వం కోల్పోతే రూ.10వేలు మాత్రమే ఇస్తామంటారా అని బాధితులు వరద బాధిత ప్రాంతాలకు వెళ్లిన సీఎంను ప్రశ్నించారు. వారి ఆవేదనలో అర్థముంది. ఈసారి వచ్చిన వర్షాలు, వరదలూ చాలా తీవ్రంగా ఉన్నాయి. అందువల్ల ఉత్తర తెలంగాణలో చాలా జిల్లాల ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. వారిని ఉద్దేశించి ప్రభుత్వం తాజాగా తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఈ క్రమంలో వరదల్లో సర్వం కోల్పోయిన ప్రతి ఇంటికీ ప్రభుత్వం రూ.17,500 ఇవ్వనున్నట్లు తెలిసింది. నిజానికి ఇది కూడా సరిపోదు. కానీ ప్రభుత్వం దగ్గర భారీగా డబ్బు లేదు. ఆర్లెడీ పథకాల అమలుకే చాలా ఖర్చు చేసింది. రుణమాఫీ కోసం వేల కోట్లు అయ్యాయి. రైతు భరోసాకు డబ్బులు కావాలి. ఈ క్రమంలోనే వరద బాధితులకు రూ.17,500 చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. రూ.17,500 లెక్కేంటి అనే డౌట్ రావచ్చు. దీనికి ప్రత్యేక లెక్క ఉంది. ఇంటి రిపేర్ల కోసం రూ.6,500, బట్టల కోసం రూ.2,500, వస్తువుల కోసం రూ.2,500, కూలీ కింద రూ.6 వేలు కలిపి మొత్తం రూ.17,500 ఇవ్వనున్నట్లు తెలిసింది. ఐతే.. ఇంటి రిపేర్లకు రూ.6,500 ఏమాత్రం చాలదని ప్రభుత్వానికీ తెలుసు. ఐతే..కేంద్రం నుంచి వరద సాయం రావాల్సి ఉంది. ఢిల్లీకి పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి.. ఎంత సాయం చెయ్యాలో నిర్ణయిస్తుంది. ఆ సాయం డబ్బును బట్టీ.. వీలైతే వరద బాధితులకు మరింత సాయం చేసే అవకాశం ఉంది. ఉంటే.. వర్షాలు,వరదలతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని రూ.10 వేలు దేనికీ చాలవని రైతులు పేర్కొంటు న్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నాయి. బీఆర్ఎస్ ఎకరాకి రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఎంత పంట నష్టపోయారో రిపోర్టులు వచ్చాక, చూసి..దానిని బట్టీ సర్కార్.. పరిహారంపై మరోసారి ప్రకటన చేసే అవకాశం ఉంటుంది. ఉంటే.. వర్షాలు ఇంకా తెలంగాణ వదలడం లేదు. ఈ వారమంతా వానలు పడతాయని భారత వాతావరణ శాఖ చెప్పింది. బంగాళాఖాతం లో వాయుగుండం ఈ ఉదయం తీరం దాటినా ద్రోణి మరో 4 రోజులు కొనసాగనుంది. దీని ప్రభావంతో వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# రామోజీ ఫిలింసిటీకి ఎప్పుడు...?

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో రామోజీ ఫిలిం సిటీని 1000 నాగళ్ళతో దున్నుతానని కేసీఆర్ శపథం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని మర్చిపోయారు. పైగా మార్గదర్శి కేసులో జగన్ ఉరిమి వస్తుంటే.. రామోజీరావును జైలుకు వెళ్లకుండా కేసీఆర్ కాపాడారు..ఎన్ కన్వెన్షన్ సెంటర్ విషయంలోనూ నాగార్జున పై కేసీఆర్ ఇదే స్థాయిలో ఉదారత చూపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదులో ఆక్రమణలను పడగొడుతోంది. చెరువులు, బఫర్ జోన్లలో నిర్మించిన నిర్మాణాలను కూల్చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు. ఇప్పటికే పాలు చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పడగొట్టింది. నిర్మాణంలో ఉన్న కట్టడాలను నేల కూల్చింది. భవిష్యత్తులోనూ చెరువులను, కుంటలు, నాలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. సాక్షాత్తు దీనిని ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో హైడ్రా దూకుడును అడ్డుకునేవారు కనిపించడం లేదు. పైగా దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరికొత్త విజ్ఞప్తులు హైడ్రా ముందుకు వస్తున్నాయి. హైదరాబాద్ నగర పరిధిలోని కబ్జాకు గురైన చెరువులు, నాయకులు నిబంధనలను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాల వివరాలను హైడ్రా దృష్టికి పలువురు తీసుకొస్తున్నారు. ఇందులో ఎక్కువగా బడా బాబులకు చెందిన నిర్మాణాలే ఉన్నాయి. అయితే వాటిపై హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటున్ననేది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో హైదరాబాద్ నగరానికి మణిహారంగా మారిన రామోజీ ఫిలిం సిటీపై తెరపైకి సరికొత్త ఆరోపణలు వస్తున్నాయి. రామోజీ ఫిలిం సిటీపై ఆరోపణలు కొత్త కాదు. అసైన్డ్ భూములు ఆక్రమించి ఫిలిం సిటీని నిర్మించారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కొంతమంది పేదలకు ఆ భూములను పంపిణీ కూడా చేశారు. వీటిపై అప్పట్లో శంకర్రావు, గోనె ప్రకాష్ రావు వంటి వారు కోర్టులను ఆశ్రయించారు. రామోజీ ఫిలిం సిటీ విస్తరించిన ప్రాంతంలో చెరువులు ఉన్నాయట. రామోజీరావు నివసించిన భవనం పక్కనే అతిపెద్ద నాలా ఉందట. దానిని ఆక్రమించి భారీ నిర్మాణం చేపట్టారట. ఈ విషయాన్ని ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ఓ సామాజికవేత్త బయటపెట్టారు. తెలంగాణ హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే ఆ నిర్మాణాలను కూడా పడగొట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది. ఈ వీడియో ప్రసారమవుతుండగానే రామోజీ ఫిలిం సిటీ లో ఉన్న చెరువులను చూపిస్తుండడం విశేషం. మరి దీనిపై తెలంగాణ హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది. మరోవైపు తెలంగాణ హైడ్రా చేస్తున్న పనులను ఈనాడు అభినందిస్తోంది. హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతోంది. మరి ఇదే స్ఫూర్తిని తన ఫిలిం సిటీ లోని చెరువులను పరిరక్షించేందుకు ప్రయోగించాలని కోరుతుందా? హైడ్రా తీసుకునే నిర్ణయం పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది..

# వణికిస్తున్న వైరల్ ఫీవర్స్

అదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతటా వైరల్ ఫీవర్స్ జనాన్ని వణికిస్తున్నాయి. అసలు ఇవి ఏ తరహా జ్వరాలో అంతుబట్టక సీనియర్ డాక్టర్లు కూడా ఆందోళన చెందుతున్నారు. జ్వరం వచ్చిన వారికి చికెన్ గున్యా, డెంగ్యూ లక్షణాలు కూడా ఉంటున్నాయి. పరీక్షల్లో నెగెటివ్ వస్తుండ డంతో అయోమయానికి గురవతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతటా వైరల్ ఫీవర్స్ జనాన్ని వణికిస్తున్నాయి. అసలు ఇవి ఏ తరహా జ్వరాలో అంతుబట్టక సీనియర్ డాక్టర్లు కూడా ఆందోళన చెందుతున్నారు. జ్వరం వచ్చిన వారికి చికెన్ గున్యా తో పాటు డెంగ్యూ లక్షణాలు కూడా ఉంటున్నాయి. అయితే బ్లడ్ టెస్టుల్లో నెగెటివ్ వస్తుండ డంతో జ్వరాలొచ్చినవారు అయోమయానికి గురవు తున్నారు. ఆసుపత్రుల్లో వైరల్ ఫివర్ కు వాడే మందులే ఇస్తున్నారు. ఈ మందులకు జ్వరాలు తగ్గకపోవడం, తగ్గినా కీళ్ల నొప్పుల వంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. జ్వరం వచ్చిన వారిలో కీళ్లు, ఒళ్ళు నొప్పుల లాంటి చికెన్ గున్యాలక్షణాలు, ప్లేట్లెట్స్ తగ్గిపోవడం, దురద, దద్దుర్లు, వాపులు లాంటివి డెంగ్యూ లక్షణాలు ఒకేసారి కనిపిస్తున్నాయి. బీపీ డౌన్ కావడం, కళ్ళు తిప్పడం వంటి లక్షణాలు కూడా ఉంటున్నాయి. ఈ జ్వరం సోకినవారు కీళ్లు, ఒళ్ళు నొప్పులతో ఆసుపత్రులకు వస్తున్నారు. వీరిలో చాలామంది సొంతంగా నడవలే కపోవడంతో కుటుంబ సభ్యులు ఎత్తుకొని తీసుకొస్తు న్నారు. రోగులను పరిశీలిస్తే డెంగ్యూ, చికెన్ గున్యా లక్షణాలు కనిపిస్తుండగా.. రక్త పరీక్షల్లో మాత్రం వైరల్ ఫీవర్ లక్షణాలు మాత్రమే వెల్లడవుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేల మందికి రక్త పరీక్షలు చేస్తే కేవలం వందల మందికి మాత్రవే డెంగ్యూ నిర్ధారణ అయ్యింది. వైరల్ ఫీవర్స్‌తో ప్రభుత్వ, ప్రైవేటు, ఆసుపత్రు ల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారు వారం రోజులైనా పూర్తిగా కోలుకోవడం లేదు. కోలుకు న్న తర్వాత కూడా 20 రోజుల నుంచి నెల వరకు కీళ్లు, ఒళ్ళు నొప్పులు, నీరసం, బీపీ, కళ్ళు తిప్పడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. నొప్పులు తగ్గడానికి డాక్టర్లు పెయిన్ కిల్లర్స్‌తో పాటు తక్కువ లక్షణాలున్న వారికి అందుబాటులో ఉన్న వైద్యం చేస్తున్నారు. నెగెటివ్ రిపోర్టులతో తీవ్రమైన జ్వరాలతో బాధపడుతున్న వారిలో చికెన్ గున్యా, డెంగ్యూ లక్ష ణాలు భౌతికంగా కనిపిస్తున్నా.. ఎలీసా టెస్ట్ లో నెగెటివ్వస్తోంది. ప్రస్తుతం తీవ్రమైన జ్వరాలకు కారణం చికెన్ గున్యా వైరస్ లాంటి మరో వైరస్ కారణం కావచ్చు. తీవ్ర జ్వరంతో బాధపడే వారికి తక్కువ మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వాల్సివస్తోంది. జ్వరాలు తగ్గినా నొప్పులు మరో 20 రోజుల వరకు ఉంటున్నాయి. ఈ జ్వరాలొచ్చిన వారు యాంటీబయోటిక్స్ ఎక్కువగా వాడకుండా పారాసిటమాల్ వాడాలి. ఫ్రూట్ జ్యూస్, ఓ ఆర్ ఎస్ తో పాటు లిక్విడఫుడ్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్ర జ్వరంతో ఉన్నవారికి తగిన మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వాల్సివస్తోందని అంటు న్నారు. ఉమ్మడి జిల్లా లోని ఆయా మండలంలో, ముఖ్యంగా ఏజెన్సీ ఉట్నూర్ లో వారం రోజులుగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఒక్కో ఇంట్లో ఇద్దరు ముగ్గురు జ్వరం, కీళ్లు, ఒళ్ళు నొప్పులతో బాధపడు తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల మెడికల్ క్యాంపులు పెట్టారు. మూడు రోజులుగా డాక్టర్లు చికిత్స చేస్తుంటే ఇప్పుడిప్పుడే కొంతమంది కోలుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జ్వరాల బాధితులు పెరిగిపోతున్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో డెంగ్యూ, విష జ్వరాల కేసుల వివరాలు నమోదు చేస్తుండగా, ప్రైవేట్ హాస్పిటళ్లలో మాత్రం వీటి లెక్కలు చూపడం లేదు. జిల్లాలో రిమ్స్ మినహా డెంగ్యూ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఎక్కడా లేవు. ప్రభుత్వ హాస్పిటల్స్కు వచ్చే రోగుల శాంపుల్ను రిమ్స్ లో నిర్ధారణ చేసి రిపోర్టు లు ఇస్తున్నారు. ఇవి అధికారికంగా వైద్యారోగ్యశాఖ రికార్డుల్లో నమోదవుతున్నాయి. కానీ ప్రైవేట్లో నమోదవుతున్న డెంగ్యూ కేసుల వివరాలు మాత్రం చెప్పడం లేదు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన మొత్తం డెంగ్యూ కేసులు ప్రభుత్వ దవాఖానాల్లోనివే. ప్రైవేట్ లో నిర్ధారణ అవుతున్న కేసులను మాత్రం బయటపెట్టకపోవడంతో వైద్యారోగ్య శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వందకు పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో చాలా మంది జ్వరాలతో హాస్పిటల్స్‌కు పరుగులు తీస్తున్నారు. ఇదే అదునుగా భావించి టెస్టుల పేరుతో భారీగా దండుకుంటున్నారు. జ్వరం ఉంటే చాలు రెండు, మూడు రోజులు అడ్మిట్ చేసుకొని మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ టెస్టులు చేసేస్తు న్నారు. ప్లేట్లెట్స్ పడిపోయాయని, డెంగ్యూ ఉందంటూ భయపెట్టేస్తున్నారు. అడ్మిట్ చేసుకొని డిశ్చార్జ్ అయ్యే వరకు భారీగా బిల్లులు వేస్తున్నరని రోగులు ఆరోపిస్తున్నారు. ఎలిసా టెస్టు ద్వారా డెంగ్యూను నిర్ధారించాలి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ హాస్పిటల్స్ డెంగ్యూ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకుంటాం. త్వరలో అన్ని హాస్పిటల్స్ తనిఖీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అనవసరంగా రోగులకు వైద్య పరీక్షలు చేస్తూ అధిక బిల్లులు వేయడం మానుకోవాలి. డెంగ్యూ కేసుల వివరాలు ప్రైవేట్ హాస్పిటల్స్ ఎప్పటికప్పుడుపంపించాలని డిఎంహెచ్ఓ సూచిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**